మౌలిక ప్రత్యామ్నాయాలకోసం అన్వేషణ 7వ రూపం
కీలక అంశాలు మరియు సూత్రాలు
వికల్ప సంగమ్ ప్రక్రియకు ఆధార నియమావళి

విషయ సూచిక

1, సమత, న్యాయం, సస్టెయినబిలిటీ ల దిశగా అడుగులు

2. ప్రత్యామ్నాయం అంటే ఏమిటి?

3. ప్రత్యామ్నాయాలలో వెలువరించబడుతున్న మూల సూత్రాలు ఏవి?

4. జీవనపు అనేక రంగాలలో/అంశాలలో ఏవి, ప్రత్యామ్నాయాలుగా చెప్పబడుతున్నవి?

5. అటువంటి ప్రత్యామ్నాయ భవితవ్యం దిశగా మనల్ని నడిపే వ్యూహాలు/మార్గాలు ఏమిటి?

6.. ఇవన్నీ కలిసి ఏకీకృతమై ఏదైనా పరిపూర్ణమైన ఒక/అనేక ప్రత్యామ్నాయ దృష్టికోణాన్ని/కోణాలను ఆవిష్కరిస్తున్నాయా? సమాధానాలు అన్వేషించవలసిన ప్రశ్నలు..

## 1.సమత, న్యాయం, సుస్థిరతల దిశగా ..
## (Towards Equity, Justice, Sustainabliity)

జీవానికి ఆధారమైన భూమి ఇప్పుడు ప్రమాదం అంచున ఉన్నది. తీవ్ర అసమానతలతోటీ, దోపిడి తోటీ క్షోభిస్తున్న మానవజాతి, తనకున్న ఒకే ఒక్క ఆధారం- ఈ భూమి- దీని పట్ల ఎంత విపరీతంగా ప్రవర్తించిందంటే, ఆ ప్రవర్తన వల్ల మన ఎరుకలో ఉన్న జీవపు ఉనికే పూర్తిగా ప్రశ్నార్ధకం అవుతున్నది. మన ప్రపంచంలో ఏర్పడిన ఇటువంటి పగుళ్ళను బట్టబయలు చేస్తూ, ఒకదానిపై ఒకటిగాను, ఒకదానినొకటి అనుసరిస్తూనూ- చిక్కుబడిపోయిన, సంక్లిష్టమైన ఈ సంక్షోభాలకు చిహ్నంగా నిలచింది, 2020-22 ల మధ్య ప్రపంచం అంతా విస్తరించిన కరోనా వైరస్. ఈ సమయంలో మనల్ని మనం అడుగుకొనవలసిన ప్రశ్నలు- 'మనల్ని, మనం నివసించే ఈ భూమిని మనం, కాపాడుకునేందుకు అవసరమైన జ్ఞానం, దూరదృష్టి మనకు ఉన్నాయా?' 'దీనికై సత్వరంగాను, విస్తారంగాను తీసుకొనవలసిన మౌలికమైన చర్యలను ఒక జాతిగా మనం తీసుకోగలమా'? పరస్పర గౌరవం, దయ, ప్రేమ, బాధ్యత, స్వేచ్ఛ, భిన్నత్వం, ఇంకా అణగి ఉండే తత్వం... ఇలాంటి లక్షణాలు పునాదిగా నిర్మింపడే ప్రపంచం... కేవలం మనుషుల మధ్య సంబంధాలే కాక, మనుషులకు- వారి చుట్టూ ఉన్న ప్రకృతికి, అందులోని సమస్త జీవరాసులకు మధ్య ఉన్న సంబంధాలు.... 'మనం వీటిని గురించి కల గనటమేనా, లేక దాన్ని వాస్తవీకరించుకునే దిశలో ఏమైనా అడుగులు వేయగలమా?'
దీనికోసం ఈనాడు అధిక ప్రచారంలో ఉన్న డామినెంట్ ఆర్థిక-రాజకీయ వ్యవస్థలకు నిజమైన ప్రత్యామ్నాయాలుగా నిలచే దృష్టికోణాలను వెలువరించేందుకు, అనుసరించేందుకు వీలైన మార్గాలను అన్వేషించేందుకు అందరం కలిసి- సంయుక్తంగా- కృషి సల్పవలసి ఉన్నది. ఈ మార్గాలే మనలను సమానత్వం వైపుకు, న్యాయం వైపుకు, సుస్థిరమైన జీవనం వైపుకు తీసుకొని పోతాయి. ఇప్పుడు మనకు వారసత్వంగా వస్తున్న భావాలు, విలువలు, దృష్టికోణాలు మరియు సంస్కృతులు, మరియు గతకాలపు-లేదా-ఆధునిక కాలంలో జనబాహుళ్యం తమకు అనువుగా ఏర్పరచుకున్న జీవన విధానాలు- ఇటువంటి వాటిని పునాదులుగా చేసుకొన, నూతనమైన అలాంటి దృష్టికోణాలు, మార్గాలు ఎదగగలవా?
ఇవి అన్నీ మనందరి మౌలికమైన అవసరాలకు, ఆశలకు తగినంత ఊతం ఇవ్వగలవా? ఒకవైపున భూమిని దోచుకోకుండా, వేరొకవైపున మనలో ఏ కొందరు ప్రివిలిజ్ ఉన్న వారికో ఆ సంపదను పూర్తిగా అప్పగించకుండా, అందరికీ ఎలాగ, మేలు చేయటం?

ఆ దిశగా కొన్ని కీలక భావనలను ముందుకు తెస్తున్నది, వికల్ప సంగమాల క్రమంనుండి వెలువడుతున్న ఈ పత్రం. చర్చలను రేకెత్తించటం, తద్వారా సమగ్రమైన ఒక దృష్టికోణాన్ని/ కోణాలను నిర్మించటంకోసం ఇది ఉపయోగ పడుతుందని మా ఆశ.

ఈనాడు అధిక ప్రచారంలో ఉన్న డామినెంట్ వ్యవస్థ (అది తనను తాను మెయిన్ స్ట్రీమ్ - ప్రధాన స్రవంతి అని చెప్పుకుంటుంది) పైగల విశాల విమర్శ ఈ చిన్ని పత్రంలో అంతర్భాగం కాదు- అయితే చదువరులకు ఆ వ్యవస్థ గురించిన ఒక సామాన్యమైన అవగాహన ఉంటుంది అని భావిస్తూ ఈ పత్రం మొదలవుతున్నది. ప్రధానంగా, పర్యావరణ పరమైన అస్థిరత (unsustainability), అసమానత, అన్యాయం, జీవనాలను- జీవన ఆధారాలను కోల్పోవటం- ఈలాంటి విషమ పరిస్థితుల వెనుక సమాజగతం అయిన మూలాలు ఉన్నాయి, అని ఈ పత్రాన్ని చదివేవారికి తెలిసి ఉంటుందని, వాటి గురించి వారికి కొంత అవగాహన ఉంటుందని మేం భావిస్తున్నాం..

కేంద్రీకరింపబడిన, నిచ్చెన మెట్లలాగా ఒకదానిపైనొకటి అమర్చబడిన రాజ్య వ్యవస్థలు, పెట్టుబడిదారీ- కార్పొరేట్- మరియు సైనిక నియంత్రణ, "అనంతమైన అభివృద్ధి, అంతులేని ఎదుగుదల" అనే మిఠాయిని ఎరగా వేసుకొని, 'దాని వెంటపడదాం' అనుకోవటం, పురుషస్వామ్యాన్ని, పురుషుల ఆధిపత్య ధోరణిని, కులంతో సహా పలు సామాజికమైన మరియు సాంస్కృతికమైన అసమానతలను పోషించుకోవటం, అసహనాన్ని ఒక సాధారణమైన లక్షణంగా చూస్తూ, భిన్నత్వాన్ని ద్వేషించే మనస్తత్వాన్ని పెంచుకోవటం, ఆధునికత పేరిట, అసమగ్రమైన శాస్త్రీయభావనల పేరిట కూడా తమ చుట్టూతా ఉన్న ప్రకృతినుండి, -తమదైన ఆధ్యాత్మిక జీవనాల నుండి తాము కూడా- విడివడిపోయి, వానితో సంబంధం లేనట్లు బ్రతకటం, ఉమ్మడి ఆస్తులు, ఉత్పత్తి సాధనాలు అన్నీ ఒక్కటొక్కటిగా ప్రైవేటు పరం అవ్వటం, వ్యక్తివాదం పెచ్చరిల్లటం, తద్వారా 'నేను'- 'వారు' ల మధ్య దూరం మరింత ఎక్కువ అయిపోవటం, సాంస్కృతికంగా భిన్నతను కలిగి ఉండే వారి' పట్ల విపరీతం అయిన విద్వేషము- తద్వారా 'మనం- వాళ్ళు' అనే విభేదాన్ని (అనేక రకాలుగా- మతం పరంగాను, జాతి పరంగాను, దేశాల పరంగాను, దుస్తులు-వస్త్రధారణ పరంగాను, ఆహారపరంగాను, ఇంకా అనేక ఇతర అలవాట్ల ఆధారంగా కూడాను) ఎక్కువ ఎక్కువగా పోషించుకుంటూ పోవటం, విజ్ఞానాన్ని అప్రజాస్వామికంగా నియంత్రించబూనటం, 'మెగా సాంకేతికత' పేరిట, డిజిటల్ మాధ్యమాలను మొత్తంగా శాసింపబూనటం- ఇటువంటివన్నీ ఈ వ్యవస్థలో అంతర్భాగాలే.

పై అన్ని అంశాలతోటీ అందరికీ ఏకీభావం ఉండకపోవచ్చును. అయితే అటువంటి సమస్యాత్మకమైన భాగాలకు సంబంధించిన చర్చలను ఆయా అంశాలవారీగా మరొకచోట ఎక్కడైనా చేసుకోవాలని మేం విన్నవిస్తూ, ఇక్కడ ఇక ఈ క్రమంలో ముందుకు పోయేందుకు గాను, మనం అందరం ఉమ్మడి సమస్యలుగా భావించే అంశాల ప్రాతిపదికన మనం అనుసరించవలసిన మార్గాలు, అవలంబించవలసిన దృష్టికోణాలు ఏమేమి ఉన్నాయో పరిశీలిస్తాము. దీనిలో భాగంగా మనకు -మరింత ముఖ్యంగా- స్థానిక ఉద్యమాలు, నిరసనోద్యమాలకు ఉండే రాజకీయ అవగాహన అవసరం అవుతుంది. ఇట్లా అవగాహనను విస్తృతం చేసుకోవటం ద్వారా ఆయా పోరాటాల నడుమన సంఘీభావం ఏర్పరచటం సాధ్యం అవుతుంది. అంతేకాదు- ప్రత్యామ్నాయాలను అంవేషించటం అంటే 'అందరూ తమ కనీస అవసరాలను వదిలిపెట్టి, వస్తువుల కొరతకు, సౌకర్యాల లేమికి గురి అవ్వాలి' అనటం కాదు- 'సుస్థిరంగాను, సమంగాను, న్యాయంగాను ప్రజలకు అందరికీ నిజమైన సంపద లభించే సమాజం గురించిన ఆకాంక్షకే, ప్రత్యామ్నాయ అన్వేషణ అని పేరు'- అని బలంగా చెప్పే వీలు కలుగుతుంది. మన పూర్వీకులు మనకు అందించిన ఒక పవిత్ర భావన- 'స్వరాజ్యం': అంటే వ్యక్తి పరంగాను, సంఘం పరంగా కూడాను- బాధ్యతతో కూడుకున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఉండటం, ప్రతి ప్రాణి పట్లా గౌరవం ఉండటం, నియమ బద్ధమైన జీవనం లేదా ఆధ్యాత్మికమైన విచారణల ద్వారా లోతులనందుకున్న స్వీయనియంత్రణ కలిగి ఉండటం- దీన్ని వాస్తవీకరించుకోవటమే ఈ అన్వేషణకు మూలం అని గట్టిగా చెప్పగలుగుతాం.

## 2. 'ప్రత్యామ్నాయం' అంటే ఏమిటి?

సమత్వం- న్యాయం- సుస్థిరత ల దిశగా మనల్ని నడిపేందుకు అనుకూలమైన ఆచరణలు- కార్యక్రమాలు, చర్యలు, (పాలసీలు) నియమావళులు, సాంకేతికతలు, మౌలిక సూత్రాలు/నిర్మాణాలు- ఇటువంటివి అన్నీ 'ప్రత్యామ్నాయాలు' అనబడుతున్నాయి. వీటిని వివిధ కమ్యూనిటీలు, ప్రభుత్వ/ప్రభుత్వేతర సంస్థలు, వ్యక్తులు, సామాజిక- తదితర సంస్థలు ఆచరించవచ్చు, లేదా ప్రవచిస్తూ ఉండవచ్చు, లేదా ప్రచారం చేస్తూ ఉండవచ్చు.

అవి గతంలో అనుసరించబడిన/అభివ్యక్తీకరింపబడిన పలు కార్యక్రమాలను ఈనాటి వాస్తవాలకు అనుగుణంగా మార్చి, తిరిగి సూత్రీకరించిన 'కొనసాగింపు' చర్యలు కావచ్చు- లేదా, పూర్తిగా కొత్తవి కావచ్చు. గుర్తించవలసిన ముఖ్య విషయం ఏమిటంటే," 'ప్రత్యామ్నాయాలు' అనే ఈ మాట వెనుక 'ఇవి అన్నీ కొత్తవి' అని గాని, 'సమాజంలో ఏమంత ప్రచారంలో లేని- పరిమితమైన వ్యాప్తి గలవి' అన్న భావన గానీ లేదు" అనేది. "దోపిడికి, దోచుకొనటానికి ఆలవాలం అయిన అధిక ప్రచారపు- డామినెంట్- 'మెయిన్ స్ట్రీం' భావజాలానికి ఇవన్నీ చాలా భిన్నమైన ధోరణులు" అని గుర్తించటం చాలా అవసరం.

చిత్రం 1. మౌలికమైన మార్పు ను ప్రతిబింబించే పుష్పం :(Flower of Transformation) - మౌలిక ప్రత్యామ్నాయాల గోళాల సమాహారం (Spheres of Radical Alternatives)

Image:

**A.** జీవావరణ విజ్ఞానం, నిబద్ధత, మరియు స్థితి స్థాపకత **: (Ecological Wisdom, integrity and resilience)**

జీవావరణపు పునరుజ్జీవనానికి అనువైన క్రమాలు ఏవైతే ఉంటాయో, వాటిని అన్నిటినీ నిలిపిఉంచటం, జీవావరణవ్యవస్థలను, జీవజాతులను, జీవక్రియలను, జీవ చక్రాలను సంరక్షించటం; ప్రాంతీయ స్థాయి నుండి భూగోళపు స్థాయి వరకూ అంతటా జీవావరణం విధించే పరిమితులను గౌరవించటం, 'మానవ సంకల్పం-ప్రయత్నం' అనే క్రియలో అన్ని చోట్లా జీవావరణ విజ్ఞానపు సారాన్ని, దాని నుండి వెలువడిన నియమావళి (ethics) ని అమలులోకి తేవటం .

**B.** సామాజిక**-**ఉద్వేగాల**-**భావనల పరంగా సంక్షేమం**,** న్యాయం

శారీరికంగాను, సాంఘికంగాను, భావనల పరంగాను, అధ్యాత్మికంగాను విలువైన, తృప్తికరమైన జీవితాలను ముఖ్యాంశాలుగా పరిగణనలోకి తీసుకోవటం,; సాంఘిక-ఆర్థిక-రాజకీయ పరమైన అన్ని అవకాశాలలోను- లబ్ధులలోను,- హక్కులలోను, బాధ్యతలలోను వివిధ కమ్యూనిటీల మధ్య, వ్యక్తుల మధ్య సమానత్వం ఉండేలా చూడటం; మానసికమైన-ఉద్వేగాలపరమైన స్థిరత్వం/ఆరోగ్యం పట్ల నిబద్ధత ఉన్న విధానాలను రూపొందించటం; ఎక్కడైతే మతవిశ్వాసాలపైన, జెండర్ పైన, కులం పైన, వర్గం పైన, జాతిపైన, కార్యక్షమత పైన- ఇటువంటి ఇతర లక్షణాల (Attributes) పైన ఆధారపడి ఏర్పరచబడ్డ అంతరాలతో కూడిన వ్యవస్థలు, విభేదాలను పోషించే వ్యవస్థలు ఉంటాయో వాటిని అన్నిటినీ తొలగించి, వాటి స్థానే దోపిడి లేని, అణచివేత లేని, ఉచ్ఛ-నీచ అంతరాలు లేని, వివక్ష లేని మానవీయమైన సంబంధాలను నెలకొల్పటం; మరియు సామూహికమైన- వ్యక్తిగతమైన మానవ హక్కులను స్థిరంగా నిలపటం.

**C.** డైరెక్టు మరియు ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం**"**

మానవ సమూహాలలో అతి చిన్న స్థాయి నుండే ప్రజాస్వామికమైన, నిర్ణయవిధానాలు అమలయ్యే వ్యవస్థలను ఏర్పరచటం; వాటిలో పాలు పంచుకునేందుకు ప్రతి వ్యక్తికి హక్కు, సామర్థ్యం, అవకాశాలు ఉండేలా చూడటం; ఈ చిన్నస్థాయి నుండి విస్తరించుకుంటూ, మరింత పెద్దవైన పరిపాలనా వ్యవస్థల స్థాయిలో ప్రతినిధులు అందరూ, తమకు ఆధారమైన క్రింది స్థాయి నిర్మాణాల పట్ల బాధ్యత, నిబద్ధత కలిగి ఉండేలా డైరెక్టు ప్రజాస్వామ్య వ్యవస్థలను రూపొందించటం; విషయ నిర్ణాయకత అనేది 'కేవలం 'ఒక మనిషి- ఒక వోటు' పై ఆధారపడి ఉండటం కాక, నిజంగా అందరి ఒప్పుదల- అంగీకారంపై ఆధారపడి చేసేదిగాను, ప్రస్తుతం వెనుకబడి ఉన్న సముదాయాల- ఉదాహరణకు మైనారిటీల- అవసరాలను, హక్కులను గౌరవించేవిగాను, వాటికి మద్దతునిచ్చేవిగాను ఉండేట్లు చూడటం.

**D** ఆర్థిక ప్రజాస్వామ్యం

స్థానిక కమ్యూనిటీలు మరియు వ్యక్తులకు (ఉత్పత్తిదారులు మరియు వినియోగదారులు అందరూ, వీలైనచోట్లల్లా ఇద్దరినీ కలిపి 'ఉత్పత్తివినియోగదారులు (Prosumers) అందాం) ఉత్పత్తి సాధనాలపైన, ఉత్పాదన పంపిణీ పైన, ఉత్పాదనను పంచుకోవటం పైన, మార్కెట్ల పైన, తమ వ్యక్తిగత సమాచారం పైన నియంత్రణ ఉండటం- ఇక్కడ స్థానికీకరణ (localisation) అనేది ప్రధాన భూమిక వహిస్తుంది. ఒక పెద్దదైన వ్యాపారం మరియు వస్తు వినియోగ వ్యవస్థ 'సమమైన లావాదేవీ (equal exchange)' అనే సూత్రం ఆధారంగా నిర్మించబడుతుంది; ఇక్కడ ప్రైవేటు ఆస్తి అనేది తగ్గి ఉమ్మడి ఆస్తికి దారి చూపుతుంది; ఆ విధంగా 'స్వంతదారుకు-పనివాడికి' మధ్య భేదం తొలగింపబడుతుంది.

**E.** సాంస్కృతిక వైవిధ్యం మరియు నాలెడ్జ్ డెమాక్రసీ:

ఇక్కడ జీవనవిధానాలలో వైవిధ్యం, మరియు భావజాలాలలో వైవిధ్యం గౌరవించబడతాయి. ఎక్కడైతే సృజనాత్మకత మరియు ఆవిష్కరణలు ప్రోత్సహించబడతాయో, ఎక్కడైతే నాలెడ్జ్ (జ్ఞానం) యొక్క ఉత్పాదన, పంచుకోవటం మరియు దాని వినియోగం(సాంప్రదాయిక/అధునికమైన- సైన్స్ మరియు సాంకేతికతలతో సహా) అన్నీ పారదర్శకంగాను, అందరికీ అందుబాటులోను ఉంటాయో, ఎక్కడైతే డాటా(Data), సమాచారం(Information), మరియు జ్ఞానం(knowledge) లు వేరు వేరుగా గుర్తించబడతాయో, మరియు ఎక్కడైతే డాటాగవర్నెన్స్ సూత్రాలు ప్రజలకు ఎవరికి వారికి తమ డాటాను నియంత్రించుకునే వెసులుబాటు ఇస్తాయో, మరియు ఎక్కడైతే ఎథికల్ లెర్నింగ్ (న్యాయమైన జ్ఞానసముపార్జన) మరియు విస్తృతి (Deepening) లు సాంఘిక జీవితానికి కేంద్రాలు అవుతాయో, అటువంటి సమాజం.

ఇటువంటి అప్రోచ్ (ఆలోచనా విధానం) వల్ల వెలువడే ముఖ్యమైన ఫలితం ఏంటంటే, సమాజంలో కృషి యొక్క కేంద్రస్థానం రాజ్యం లేదా కార్పోరేషన్లు కాక, వాటి స్థానే తమదైన గట్టి, ఉమ్మడి సామాజిక అవసరాన్ని గురించిన వ్యక్తుల సమూహం- "కమ్యూనిటీ"యే కేంద్రబిందువు అవ్వటం. ఈ కమ్యూనిటీ అనేది పలు రూపాలలో ఉండవచ్చు, ప్రాచీనకాలపు గ్రామం నుండి ఆధునిక యుగపు 'అర్బన్ పరిసరం'(urban neighborhood) వరకు, లేదా ఒక విద్యాసంస్థ యొక్క విద్యార్థిసంఘం వరకు- లేదా ఇంకా సమమైన ఆలోచనలు కలిగిన వర్చువల్ (డిజిటల్ రూపం అయిన, ఒక ప్రదేశానికి పరిమితం కాని- విశ్వవ్యాప్తం అయిన) నెట్వర్కులు కూడా కావచ్చు. ఈ సందర్భంగా 'ఇటువంటి సమూహాలలో అనేకానికి అంతర్గతమైన అసమానతలు, సంఘర్షణలు ఉండవచ్చు, వేటికవి తమలోని వైరుధ్యాలను పరిష్కరించుకోవలసిన అవసరం ఎప్పటికప్పుడు ఏర్పడుతూ ఉండవచ్చు' అని గుర్తించటం కూడా ముఖ్యమే. అంతేకాక కొన్ని సందర్భాలలో కమ్యూనిటీ అనేది వ్యక్తిపై చాలా ఎక్కువ భారం అయ్యే అవకాశం కూడా ఉన్నది- వ్యక్తి బలవంతుడై తన కమ్యూనిటీని పట్టించుకోని సందర్భాలకు, లేదా ఎదిరించే సందర్భాలకు ఇది వ్యతిరేకం. -వీటి మధ్య ఒక సమతౌల్యత ఉండటం అవసరం. ఉదాహరణకు కమ్యూనిటీలో సమత్వంకోసం జరిగే పోరాటాలు ఇటువంటివి. ఇట్లాంటి సమూహాల అవసరాన్ని, వాటి అస్తిత్వాన్ని, వాటి ప్రాధాన్యతను COVID పాండెమిక్ సంక్షోభం ఎత్తి చూపింది.

ఇప్పుడు ఉన్న ఏలాంటి కార్యప్రణాళికలు, సంస్థాగత కార్యాచరణలు కూడా పైన పేర్కొన్న ఐదు గోళాల (రంగాల) లో పేర్కొన్న అంశాలను అన్నిటినీ పరిపూర్ణంగా పాటిస్తున్నట్లు, సొంతం చేసుకున్నట్లు ఉండకపోవచ్చు. ఏదైనా ఇనిషియేటివ్ (కార్యాచరణ) పై ఐదింటిలోనూ కనీసం ఏ రెండింటినైనా చాలావరకూ అమలు చేసి చూపిస్తున్నట్లయితేను (నిజానికి 'అమలు చేసే దిశగా కదలుతున్నట్లయితే' 'చెప్పటంలోను, చేతల్లోను కూడా అటువంటి దిశలోనడిచేందుకు అనుకూలత చూపుతుంటే'- అనాలి కావచ్చు) ; ఇక మిగిలిన మూడు అంశాలనీ గుర్తించి అమలు పరచకపోయినా, కనీసంగా వాటికి వ్యతిరేక దిశలో చలిస్తూ ఉండకపోతేనూ- బహుశః మనం దాన్ని ఒక ప్రత్యామ్నాయం క్రింద గుర్తించే వీలు ఉందేమో. దీని అర్థం ఏంటంటే, ఉదాహరణకు, ఒక ఉత్పాదక సంస్థ ఏదైనా, ఆర్థిక డెమాక్రసీని సాధించిందనుకోండి; కానీ దానికి జీవావరణం పరంగా సుస్థిరమైన విధానం ఏమీ లేదు అనుకోండి; ఆ సంస్థ నిర్వహణలోగాని, మిగులును పంపిణీ చేసే విధానంలోగాని సమానత్వపు పోకడలు లేవనుకోండి, అప్పుడు అటువంటి సంస్థను 'ప్రత్యామ్నాయం' (alternative) అనరాదు. అలాగే, ఏదైనా ఒక అద్భుతమైన సాంకేతికత ఉందనుకోండి, శక్తివినియోగాన్ని అది బాగా తగ్గించగలుగుతున్నది అనుకోండి, కానీ అది కేవలం అత్యంత సంపన్నులకు మాత్రమే అందుబాటులో ఉంటుందన్నప్పుడు ఇక అది ప్రత్యామ్నాయం క్రింద లెక్కించబడదు (అయితే ఒకవేళ 'ఎప్పుడైనా భవిష్యత్తులో అది పేదలకు కూడా అందవచ్చు' అనే అవకాశం కనిపిస్తున్నంత వరకూ దాన్ని ఇంకా పరిగణనలోకి తీసుకొనవచ్చు.

ఈ సందర్భంలోనే ఇక్కడ మరొక విషయాన్ని పేర్కొనాలి. ఇది సమాజగతమైన పలు కార్యకలాపాలకు వెలగట్టి, బేరీజు వేసి, మార్కులు ఎక్కువ-తక్కువ వేసి, 'నీతి'అనో-'అవినీతి' అనో, ముద్రలు వేసి వెలివేసే కార్యక్రమం కాదు. ఇది వ్యక్తులు, సంస్థలు, సమూహాలు ఒకదానితో ఒకటి సంబంధబాంధవ్యాలను పెంచుకునేందుకు, కలసి పనిచేసేందుకు, కలసి చర్చించుకొని ఉమ్మడి దృష్టికోణాలను ఆవిష్కరించుకునేందుకు, ఉపకరించే కార్యశీలమైన ( ప్రాక్టికల్ ) విధానం.

ఇలా, ఈ పత్రాన్ని అనుసరించి చూసినప్పుడే, ప్రత్యామ్నాయ దృష్టికోణాల సమాహారపు (వికల్ప సంగమ్ యొక్క) కార్యాచరణ ద్వారా వెలువడింది- Alternatives Transformation Format (ప్రత్యామ్నాయాల

పరివర్తన నమూనా) అనేది: ఈ సాధనాన్ని (tool) ఉపయోగించుకొనటం ద్వారా వ్యక్తులు, లేదా సంస్థలు - 'తాము చేసే పలు సామాజిక కార్యక్రమాలు ఎంతవరకు పరిపూర్ణంగా (holistic) ఉన్నాయి, ఎంతవరకు సమగ్రంగా (integrated) ఉన్నాయి (లేదా ఎంత అస్థిమితంగా(inconsistent)ను, ఎంత అతుకులబొంత(fragmented)గాను ఉన్నాయి) అని తమకు తాముగా అంచనా వేసుకోవచ్చు; అట్లా తాము ఏ పనుల్లో- ఎక్కడ- ఎటువంటి మార్పులు తెచ్చుకోవటం మంచిదో ఆలోచించవచ్చు.
"పైన పేర్కొన్న ఈ (ఐదు) రంగాలు అయినా, క్రింద పేర్కొనబోతున్న ఆధార సూత్రాలు/విలువలు అయినా ఎవరికి వారికే ప్రత్యేకంగా వర్తిస్తాయి- సంస్థల పరిమాణం (scale) ఆధారంగాను (స్థానిక కార్యాచరణ/గ్లోబల్ కార్యాచరణ, లేదా వ్యక్తిగతం/కమ్యూనిటీ స్థాయి కార్యాచరణ, లేదా మానవ/ఇతర జాతి స్థాయి కార్యాచరణ, లేదా కాలప్రమాణ ఆధారితమైన (short term లేదా long term, లేదా కాలాన్ని చూసే తీరులో భేదాలు- linear/circular/spiral ) ఇవి మారుతూ ఉంటాయి" అని మేము గుర్తిస్తున్నాం.

'ప్రస్తుత అమానవీయ వ్యవస్థకు ప్రత్యామ్నాయం అనేది నిజంగా ఎట్లా ఉండాలి' అని సూక్ష్మ స్థాయిలో చర్చించటంలో సహాయకారి అవ్వటం కోసమే పైన పేర్కొన్న అంశాలను ఒక దగ్గర చేర్చి వ్రాయటం జరుగుతున్నది.

### ౩. ప్రత్యామ్నాయాలకు ఆధారాలుగా ఎటువంటి సూత్రాలు ఉంటాయి?

ప్రాక్టికల్ మరియు మౌలికమైన ప్రత్యామ్నాయాలు అన్నీ ఒకలాగా ఉండవు. ప్రాదేశికమైన పరిస్థితుల వైవిధ్యత ఎంతగా ఉంటుందంటే, వీటిని వేటినీ కచ్చితంగా అదే రూపంలో మరొక ప్రాంతంలో, మరొక ప్రజల మధ్య- అమలు పరచే వెసులుబాటు ఉండదు. పెనుమార్పు (macro transformation) ఏదైనా చేకూరాలంటే ప్రత్యామ్నాయాల స్థాయి ఒకింత ఉండటం ముఖ్యమే అయినప్పటికీ,
చిన్న స్థాయి లేదా పెద్ద స్థాయి (scale) అనేది, అదే రూపంలో మరొక చోట పునర్నిర్మింప జేయటం (replication) వల్ల గాని యథాతథమైన అమలు (cloning) వల్లగాని ఏర్పడదు.
దేన్నైనా పై స్థాయిలో వర్తింప జేయటం (upscale)- అంటే ఏదైనా ఒక చిన్నపాటి కార్యక్రమాన్ని పెద్దదిగాను, మరింత పెద్దదిగాను విస్తరింపజేసి మరొక చోట అమలు చేయటం- వల్ల కూడా ఇది సాధ్యం అవ్వదు. (ఉదాహరణకు పెద్ద వ్యాపార సంస్థలు (కార్పొరేషన్లు), ప్రభుత్వ సంస్థలు, కొన్ని కొన్ని సివిల్ సొసైటీ సంస్థలు (NGOలు) కూడా!) అట్లా విస్తరించి అమలు చేసినప్పుడు ఇవి (ఆఫీసు పరమైన-) బ్యూరోక్రాటిక్ విధానాలకు దగ్గరయ్యేట్లు చేసి, వాటి మౌలికమైన విలువలను దూరం చేస్తాయి. నిజానికి వీటిని ఔట్‌స్కేల్ చేయటం వల్ల కొంత ప్రయోజనం ఉండవచ్చు- ఔట్‌స్కేల్ అంటే ఏంటో వివరిస్తాను: ఏవైనా కార్యప్రణాళికలు 'మౌలికమైన మార్పును ప్రోత్సహిస్తున్నాయి' అని తెలియగానే, ఆయా కార్యక్రమాలకు ఆధారాలుగా నిలచిన మౌలిక విలువలను, మార్పు క్రమాన్ని అర్థం చేసుకొనటం మొదటి మెట్టు. తదుపరి, అలా అర్థం చేసుకున్న విలువలను, మార్పు క్రమాన్ని తగిన మార్పులతో వేరొక చోట అమలు పరచటం, ఆపైన అదే విధంగా తమవైన మార్పులతో వేర్వేరు ప్రాంతాలలో అమలు చేస్తున్న ఇతర వ్యక్తులు- లేదా సంస్థలతోటి నెట్‌వర్కింగ్ చేసి (సంభాషించి, చేయి కలిపి), తద్వారా తమ వ్యక్తిమత (individuality)ను, లేదా తమదైన ప్రత్యేకతను ఏ కొంచెం కూడా కోల్పోకుండానే, మార్పుకు కీలకం అయిన కనీస బలాన్ని (critical mass) సాధించటం- ఇది ఔట్‌స్కేల్ అనబడుతుంది.
కార్యకారిణిని Deepscale చేయటం కూడా ప్రధానమే: 'డీప్ స్కేల్' అంటే- చేపట్టే కార్యాచరణ లోతును పెంచటం, మార్పుకు (transformation) దోహదపడే చర్య(process)లను ప్రజలు ఆచరించటం, దాని నుండి నేర్చుకోవటం, ఆపైన విస్తారంగా సొంతం చేసుకోవటం.
ఇటువంటి నెట్‌వర్కులను ఏది, కలిపి ఉంచుతుంది? బహుశః వీటి లక్ష్యాలు ఒకటి అవ్వటమే (commonality of purpose) వీటిని కలిపి ఉంచే శక్తి. దానికోసమై ఈ కార్యాచరణలు అన్నీ ఏవో ఉమ్మడి విలువలను, న్యాయసూత్రాలను అనుసరిస్తాయి- ఆ ఉమ్మడి విలువలే ఈ శక్తికి పునాది అవుతాయి. ఈ విషయాన్ని మేము ఈ క్రింద వివరిస్తాము:
అంతేకాదు- ప్రత్యామ్నాయాలకోసం అయ్యే ఈ వెతుకులాట కేవలం ఇప్పుడు జరుగుతున్నది మాత్రమే కాదు- ఇది నిరంతరంగా జరిగే ఒక ప్రక్రియ. ప్రతి కొత్త పరిస్థితీ తనకు తగినట్లు కొత్త డిమాండ్లను, కొత్త పరిష్కారాలను ముందుకు తెస్తుంది. అందుచేత ప్రత్యామ్నాయాలు కూడా వాటికి తగినట్లు నిరంతరంగా ఎదుగుతూ, మార్పు చెందుతూ పోతాయి: అట్లా వీటికి ఒక అంత్యబిందువు (end point) అంటూ ఏమీ ఉండదు.
ఈ ప్రత్యామ్నాయమార్పు లను అమలు పరచే వాళ్ళు (actors) ఆ పనిని ఎలా చేస్తారు, దాన్ని ఇతరులు ఎలా చూస్తారు అనేది నిజంగానే వారి వారి దృష్టికోణాలపై ఆధారపడుతుంది. ఈవిశ్వంలో ప్రతివ్యక్తి/ప్రాణికి ఎటువంటి స్థానం ఉన్నది; ప్రతివారికీ తాముగాని ఇతరులు ఎవరితో ఎటువంటి సంబంధం ఉన్నది; ప్రకృతితో ఎటువంటి

సంబంధం ఉన్నది, అస్తిత్వం అంటే ఏమిటి.. వంటి దృక్పథాలు అన్నీ వారి ఈ అవగాహనను ప్రభావితం చేస్తాయి. ప్రత్యామ్నాయాలను సంకల్పించే కార్యప్రణాళికలు అనేవి అటువంటి అన్ని దృక్పథాలలో భాగంగా ఉంటూ, వాటి నుండి వెలువడే అనేక విలువలమీద, జీవన సూత్రాలమీద ఆధారపడి విస్తరిస్తాయి. ఏ ఒక్క కమ్యూనిటీని తీసుకున్నా అందులో అంతర్భాగమై ఇటువంటి దృక్పథాలు అనేకం ఉండటానికి ఆస్కారం ఉంది అని ఈ సందర్భంగా గుర్తు పెట్టుకోవాలి. ఆయా కమ్యూనిటీల సభ్యులు జెండర్ పరంగాను, వర్గం, లేదా కులం, జాతి, వయసు తదితరాల పరంగా ఎట్లా అమరి ఉన్నారు అనేదానిపై ఇది ఆధారపడుతుంది.
వివిధ ప్రత్యామ్నాయ కార్యాచరణలకు ఉమ్మడి ఆధారాలుగా నిలచే సూత్రాలు- అన్నిటి వెనకా ఉండి నడిపించే మౌలిక భావనలను గుర్తించటం వీలే. అటువంటి మూలసూత్రాలు/మౌలిక విలువలు కొన్ని నిజంగానే ఈ క్రింది పట్టికలో క్రోడీకరించబడ్డాయి: ఇవన్నీ కూడా ఒకదానికొకటి సంబంధంలేనివి ఏమీ కావు- నిజానికి ఇవి ఒకదానితో ఒకటి ఎక్కడో ఒకచోట సంయోగం చెందుతూ(overlap) వాటి పరస్పర సంబంధాన్ని పెంపొందింప జేసేవిగా ఉంటాయి. ఈ పట్టికలోని అంశాలలోను, అంతేకాక ప్రతి అంశాన్ని గుర్తించేందుకుగాను ఇచ్చే వివరణలో కూడాను మార్పు చేర్పులు ఉంటాయి:

గమనిక: ఇక్కడ పేర్కొన్న సూత్రాలకు పునాదిగా మరింత సూక్ష్మమైన, మౌలికమైన మానవీయ విలువలు దయ, జాలి, సంవేదనశీలత, నిజాయితీ, నిబద్ధత, సత్యసంధత, సహనశీలత, దానశీలత, శ్రద్ధ మొదలైనవి ఉంటాయని, వాటి పట్టిక కూడా ఒకటి తయారు చేయవచ్చుననీ మేం గుర్తిస్తున్నాం. ఆధ్యాత్మిక పరంపరలు, సెక్యులర్ సామాజికన్యాయాలు కూడా అనేకం ఈ విలువలను ఘోషిస్తూవచ్చాయి. క్రింది అంశాలను గురించి చర్చించేటప్పుడు ఆ మౌలికవిలువలే ఈ సూత్రాలకు కేంద్ర భావనలు అని గుర్తుపెట్టుకోవాలి.
జీవావరణ నిబద్ధత **(ecological integrity)** మరియు ప్రకృతి యొక్క హక్కులు **(Rights of Nature[2])** (కేవలం సంస్కృత సంప్రదాయాలనుండి మాత్రమే కాక, దేశంలోని విభిన్న సంప్రదాయాలలో ఉపయోగించిన పదాలను ఇక్కడికి తెచ్చి ఉపయోగించవలసి ఉన్నది)
భూమిపై నెలకొన్న సమస్త జీవుల ఉనికికి అధారమైన జీవావరణపు ప్రక్రియలు, మరియు జీవావరణాన్ని పునర్నిర్మించే ప్రక్రియలు కూడా, (ముఖ్యంగా గ్లోబల్ ఫ్రెష్ వాటర్ చక్రం) , ఎకోసిస్టమ్, జీవవైవిధ్యం.

భూమి పై గల ప్రతి ప్రాణికి (అవి పెంపుడువైనా, అటవీజాతులవైనా సరే) తాము ఉనికి లోకి వచ్చి పరిణామం చెందిన స్థితిగతులలో ఉంటూ కొనసాగేందుకు, అభివృద్ధిచెందేందుకు తగిన హక్కులు , భూమిని అనుసరించి ఉండే ప్రకృతికి చెందవలసిన హక్కులు[2] , కమ్యూనిటీగా కలిసి జీవించే అవకాశం కలిగినందుకు గాను ఆ కమ్యూనిటీ పట్ల గౌరవమర్యాదలు కలిగిఉండటం, అందులో భాగమైనందుకు సంతోషించటం- (ఈ సందర్భంగా అంతరించిపోవటం, మార్పు చెందటం వంటి జీవపరిణామ సంబంధమైన సహజ ప్రక్రియలు అనేకాన్ని గుర్తించి గౌరవించటం, అలా గౌరవిస్తూనే, వాటికి, మానవులు తమ చుట్టూ ఉన్న పర్యావరణాన్ని తమకు అనుగుణంగా ఉపయోగించుకోవటం అనే అవసరానికి- మధ్య నిజంగా ఏమన్ని వైరుధ్యాలు లేవని, ఇవి రెండూ ఒకదానికొకటి వ్యతిరిక్తాలు కావని గుర్తించటం అవసరం)

సమత్వం **(equity),** న్యాయం**(justice),** కలసిపోవటం **(inclusion)** మరియు అందుబాటు **(access):**
ప్రకృతివనరుల అందుబాటు, ప్రకృతి సంసర్గం (కలయిక) అనేవి ప్రస్తుతం ఉన్నవారికి, భవిష్య తరాలలోని వారికి కూడా- మానవులందరికీ సర్వసమానంగా ఉండటం; ఇవే కాక నిర్ణయాలు తీసుకునే అధికారం, భాగస్వామ్యం వహించే అవకాశం, మానవులుగా సుఖ సంతోషాలతో ఉండేందుకు అనుగుణమైన పలు సాంఘిక- సాంస్కృతిక- ఆర్థిక-రాజకీయ- జీవవైవిధ్య- మరియు మనోసంబంధమైన అంశాల పరంగా సమత్వం ఉండటం. తమ హక్కులకోసం ఇతరులెవరి హక్కులకూ భంగం వాటిల్ల కుండా చూసుకోవటం; జెండర్, వర్గం, కులం, జాతి, పుట్టుక మొదలైన ఇతర విభజనలకు అతీతంగా మానవులందరికీ (ప్రస్తుతం శారీరికంగాను, మానసికంగాను, సామాజికంగాను 'డిజెబిలిటీ' ఉన్నది- "వీళ్ళు విభిన్నం" అని ప్రక్కకు పెట్టబడినవారికి అందరికీ కూడా ) సామాజిక, ఆర్థిక, మరియు పర్యావరణ న్యాయం సమంగా లభించటం. కుటుంబాల స్థాయిలో కూడా అన్యాయము, అసమానము అయిన మానవ సంబంధాలు ఉన్నాయి అని గుర్తించటం, ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయటం అవసరం.
సహభాగిత**-** పాలుపంచుకోవటం**:** అర్థవంతమైన పనులు చేసేందుకు**,** వాటిలో పాలుపంచుకునేందుకు తగిన హక్కు**,** బాధ్యత కూడా కలిగి ఉండటం**:**
మౌలికమైన, భాగస్వామ్యశీలమైన ప్రజాస్వామ్య వ్యవస్థలో భాగంగా తమ జీవితాలను శాసించే ముఖ్యమైన నిర్ణయాలు తీసుకొనే ప్రక్రియలో అర్థవంతంగా పాలుపంచుకునేందుకు, మరియు ఆ విధంగా పాలుపంచుకునే శక్తిని ఇచ్చే సందర్భాలలో నేరుగా పాల్గొనేందుకు ప్రతి పౌరునికి హక్కు ఉంటాయి.

అటువంటి హక్కులకు అనుగుణంగా, జీవావరణ సుస్థిరత (ecological sustainability), మరియు సాంఘిక-ఆర్ధిక సమానత్వం (socio-economic equity) అనే రెండు మూలసూత్రాల ఆధారంగా తీసుకొనబడే విషయ నిర్ణయ ప్రక్రియ అర్ధవంతంగా ఉండేలా చూడటం ప్రతి పౌరునియొక్క, ప్రతి కమ్యూనిటీయొక్క బాధ్యత అవుతుంది.

వివిధత: వైవిధ్యం **(diversity)** మరియు బహుళత **(pluralism):**
పర్యావరణంలోను, జీవావరణాలలోను, జీవవర్గాలలోను, వనచర-పెంపుడు జంతువులు రెండింటిలోనూ, వాటన్నిటి మౌలికజీవకణనిర్మాణాలలో (jeans) లోను, సంస్కృతుల్లోను, జీవన విధానాలలోను, వారిపైన జ్ఞానసముపార్జనావ్యవస్థల(knowledge systems)లోను, విలువలలోను, జీవనాధారాలలోను (livelihoods), దృష్టికోణాలలోను, (మూలవాసుల, స్థానిక కమ్యూనిటీల, మరియు యువతతో సహా ప్రతి ఒక్కరి) విధివిధానాల(policies)లోను, ఉండే వైవిధ్యత- అవి ఎంతవరకు సుస్థిరత, సమానత మరియు న్యాయం అనే మూడు మూలుసూత్రాలకు అనుగుణంగా ఉంటాయో అంతవరకు- వాటన్నిటిలోని వివిధత పట్ల గౌరవం కలిగి ఉండటం.
సాముదాయికత: ఉమ్మడి వనరులు మరియు సహభాగిత్వం వ్యక్తిగత స్వేచ్ఛతో కూడి ఉండటం
ఆలోచనలు, పనులు అన్నీ మానవుల ఉమ్మడి జీవనంపైన, మరియు వారి సహకారశీలత మీద ఆధారపడినవై. సామాజిక-సాంస్కృతిక, ఆర్ధిక మరియు జీవావరణపరమైన అంశాలన్నీ ఉమ్మడి వనరులు పునాదిగా ఉంటూ (వ్యక్తిగత ఆస్తి నుండి దూరంగా జరిగి) ఒకవైపున ఉమ్మడి సంరక్షణ (Common custodianship) ను; మరొకవైపున వ్యక్తిగత స్వేచ్ఛ, ఆకాంక్షలను('భిన్నంగా ఉండటం ఒకరి హక్కు' అనే ఆకాంక్షతో సహా)- రెండింటినీ గౌరవించేదిగాను, అటువంటి ఉమ్మడి సమూహాలలో (collectivities) వ్యక్తిగతంగాను మరియు కమ్యూనిటీల మధ్య కూడా ఒకటే ఐన సామూహిక భావన పునాదిగా జరిపే నూతన ఆవిష్కరణలు, పరస్పర ప్రేమాభిమానాలు, ఇచ్చిపుచ్చుకోవటాలతో (sharing and caring) కూడిన మానవ సంబంధాలు, ఉమ్మడి కార్యాచరణలు మూలస్తంభాలుగా ఉండటం.

స్థితి స్థాపకత **(resilience)** మరియు అనువర్తనశీలత **(adaptability)**
ప్రకృతియొక్క స్థితి స్థాపకతను సశక్తంచేసే పరిస్థితులను గౌరవించటంతో పాటు, బాహ్య/ అంతర్గత మార్పులను కలిగించే శక్తులను ఒకవంక నిరంతరంగా ఎదుర్కొంటున్న నేపధ్యంలోనే, జీవావరణపరమైన సుస్థిరతను మరియు సమత్వాన్ని నిలుపుకుంటూ, దానికి అవసరమైన స్థితిస్థాపకతను నిలుపుకునేందుకు, దానికోసం అవసరమైనంతగా అనువర్తన చెందేందుకు, అసలు దానికి ప్రతిస్పందించేందుకు కూడా కావలసిన సామర్ధ్యాన్ని కమ్యూనిటీలు, మరియు మొత్తంగా మానవజాతి, కలిగి ఉండటం. ప్రతి తరానికీ మార్పు చెందుతున్న విలువల(generational values) నడుమన ఇటువంటి ప్రయత్నాలను జారిపోకుండా నిలిపిఉంచటం.
స్వావలంబన, ఆత్మనిర్భరత, మరియు స్వదేశీ **(Subsidiarity, self-reliance, and ecoregionalism)**
విషయాలను నిర్ణయించేటప్పుడు ప్రతి ఒక్క సభ్యుడూ ఆ ప్రక్రియలో పాలుపంచుకునేందుకు వీలు కల్పించేంత చిన్న స్థానిక సమూహాలు- గ్రామీణ ప్రాంతపు కమ్యూనిటీలు, పట్టణప్రాంతపు కమ్యూనిటీల వంటివి- అటువంటి చిన్న సమూహాలను పరిపాలనకు సంబంధించిన ప్రాథమిక యూనిట్లు గా గుర్తించటం. అటువంటి యూనిట్లు ఆరోగ్యం, విద్యలతో సహా తమపైన ఇతర మౌలిక అవసరాల పరంగా ఒకప్రక్క ఆత్మనిర్భరతను పోషించుకుంటూనే, మరొక ప్రక్క పర్యావరణప్రదేశ (Bioregional level) స్థాయిలోను, జీవావరణప్రదేశ (Ecoregional level) స్థాయిలో కూడాను నైసర్గికంగాను (landscape), ప్రాంతీయంగాను (regional), జాతీయంగా(national)ను, అంతర్జాతీయంగా(International) కూడాను ఉన్న సంస్థ (institutions)తో పరస్పర సంబంధాలు కలిగి ఉంటాయి. ఆ సంస్థలు ఈ ప్రాథమిక యూనిట్లకు జవాబుదారీగా ఉంటాయి. (ఇక్కడ ఆత్మనిర్భరత (self-reliant) అంటే వీలైనంతవరకూ తమ కనీస అవసరాలకోసం తమ స్వశక్తిపై ఆధారపడి ఉండటం, తమ శక్తిని మించిన వాటి కోసం ప్రభుత్వం వారు గ్యారంటీ ఇచ్చే కేంద్రీకృత సంస్థలపై ఆధారపడినదానికంటే అధికంగా స్థానిక/ప్రాంతీయ సంస్థ/వ్యక్తులపై ఆధారపడటం)
స్వతంత్ర ప్రతిపత్తి**(Swaraj)** మరియు సర్వసత్తాకత **(sovereignty)**
తమ దేశ హద్దులను తమకు తాముగా కాపాడుకోవటం, లేదా తాము నివసించే పరిసరాలను తమను ఆవరించి ఉన్న ప్రకృతిలోని అంశాలను సంరక్షించుకోవటంతోబాటు, డైరెక్టు (direct) మరియు మౌలిక(radical democracy) ప్రజాస్వామ్యపు కార్యకారణిని తాముగా నిర్వహించుకోవటంతోబాటు,
తమను తాము పరిపాలించుకునేందుకు, లేదా తమ నిర్ణయాలు తాము తీసుకునేందుకు, తమంత తాము ప్రజలలాగాను, కమ్యూనిటీలలాగాను ఆత్మనిర్భరతతో జీవించేందుకు, అవసరమయ్యే సాముదాయకమైన హక్కులు మరియు సాముదాయకమైన సామర్ధ్యాలు.

సరళ జీవనం **(simplicity),** మరియు/లేదా తృప్తి **(sufficiency) :** మోజు తీరటం కంటే అవసరం తీరటం ముఖ్యం **(need over greed).**
జీవిస్తూ పోవటం, జీవించటం కోసం, జీవనాధారం కోసం, ఏదైతే పర్యావరణపరంగాను జీవావరణపరంగాను సుస్థిరమైన జీవనమో, ఏది సమత్వాన్ని ప్రతిబింబించే జీవితమో, దాన్ని కొనసాగిస్తూ, తమకు ఉన్నదానితో తృప్తిగా బ్రతకటం (అపరిగ్రహం). అవసరం (need) కు మోజు (greed) కు మధ్య గల భేదాన్ని గురించి మరింత వివరంగా వ్రాయాలి.

పని/ఆవిష్కరణలో ఇమిడిఉన్న మర్యాద- గౌరవనీయత **(Dignity)** మరియు సృజనశీలత **(creativity)**
శారీరకమైనదైనా, మేధోపరమైనదైనా, మరేలాంటిదైనా సరే- అన్ని విధాలయిన కృషి-పని పట్లా గౌరవం కలిగి ఉండటం. ఎటువంటి వృత్తి అయినా, ఎలాంటి పని అయినా మరే ఇతరమైన వృత్తి/పని కంటే ఉన్నతమైనది లేదా నీచమైనది కాదు అని విశ్వసించటం, శారీరకశ్రమకు, ఇళ్ళలో ఆడవారు చేసే జీతం లేని శ్రమకు, ఇష్టంగా ఇవ్వటం/పంచుకోవటం అనే ప్రక్రియలకు తమపైన ఉన్నత స్థానాన్ని ఇవ్వటం, అయితే ఆ క్రమంలో ఏ వృత్తినీ ఎటువంటి కులంతోటీ-లేదా జెండర్ తోటీ జతపరచకపోవటం, అన్ని రకాల పనులూ తమకు తాముగా మర్యాదను నిలిపేవిగా ఉండాలి, ప్రమాదరహితంగా ఉండాలి, దోపిడీకి ఆస్కారం లేకుండా ఉండటం( ప్రమాదకరమైన కెమికల్/విష పదార్ధాల తయారీ క్రమాలను ఆపివేయటం), పని గంటలను కుదించటం, పనితో మరింత సృజనతో కూడిన, మరింత సంతోషకరమైన, అనుబంధాన్ని పెంపుజేయటం ద్వారా 'పని' మరియు "విశ్రాంతి" ల మధ్య ఉండే కృతకమైన విభేదాన్ని తొలగించటం, వెదకి-ప్రశ్నించి తెలుసుకోవటం (spirit of enquiry) అనే తత్వాన్ని, 'నేర్చుకోవటం' అనే ప్రక్రియ పట్ల అభిరుచిని ప్రోత్సహించటం.
అహింస**(Non violence),** సామరస్యం**(Harmony),** శాంతి**(Peace),** సహజీవనం**(Coexistence),** మరియు పరస్పర ఆధారిత జీవనం**(interdependence)**

ఇతరులెవరైనా సరే, వారి శారీరక, మానసిక, మరియు ఆధ్యాత్మిక ఆరోగ్యం ఎటువంటిదైనా, వారిని గౌరవించటం, ఇతరులకు కీడు తలపెట్టకుండా ఉండే తత్వం, ప్రజల నడుమన సామరస్యాన్ని, శాంతిని కలిగించే పరిస్థితులు, ఆహారం, నీరు, శక్తి వంటి వనరులను వృధా చేయటం, వాటిని బాధ్యత లేకుండా వాడటం వంటివి కూడా అటువంటి అవకాశంలేని బడుగులపై చేసే ఒక విధమైన హింస-ఒక అత్యాచారం అని గుర్తించటం.
ఉత్పాదనలోను మరియు వినియోగంలో కూడాను దక్షత **(efficiency)**
ప్రకృతి సంబంధాలలోను, మరియు ప్రకృతివనరుల వినియోగంలోను దక్షత (efficiency). ఈ దక్షతను వస్తు సంపద యొక్క 'వృధా' ను పూర్తిగానో, లేక పాక్షికంగానో వీలైనంత కుదించటానికి ప్రమాణంగా చూడాలి. (ఆధునిక పరిశ్రమలు చూసినట్లుగా ఉత్పాదనను మరింత ఫలవంతం చేయటానికి ప్రమాణంగా చూడరాదు.)
గౌరవమర్యాదలు**(dignity)** మరియు నమ్మకం**(trust)**
వారి జెండర్ తోటి, జాతి తోటి, వర్గంతోటి, కులంతోటి, వయసుతోటి లేదా మరే ఇతర ఐడెంటిటీతోటి ఏలాంటి సంబంధమూ లేకుండా, ప్రతిఒక్కరికీ గౌరవమర్యాదలతోటి, నమ్మికతోటి వ్యవహరింపబడే హక్కు ఉంటుంది అని గుర్తిస్తూ వారితో మర్యాదగా ప్రవర్తించటం; వారిని ఎటువంటి నైతికపరపు ఔద్ధత్యం నుండీ బేరీజు వేసి తులనాత్మకంగా చూడకపోవటం.
సంతోషం **(Joy)**
జీవితం యొక్క అన్ని అంశాలలోను సంతోషపు స్ఫూర్తిని, సంతోషపు ఆచరణని, ఆనందాన్ని, జీవనపు తేలికదనాన్ని అలవరచుకోవటం, ఆ క్రమంలో ఇతరులెవ్వరికీ ప్రమాదం కలగకుండా చూడటం.

**4.** జీవితం యొక్క పలు అంశాలు/అంగాలు/ విభాగాల్లో ఒక్కొక్కదానిలోను ప్రత్యామ్నాయాలు ఏమి ఉన్నాయి**?**
సమాజం**,** సంస్కృతి మరియు శాంతి
మానవజీవితపు సాంఘిక మరియు సాంస్కృతిక కోణాలను మెరుగుపరచటం కోసం చేస్తున్న ప్రయత్నాలు:
* దేశంలోని లెక్కలేనన్ని కళలు- దృశ్య (visual art), అభినయ (performing art), మరియు ఇతర కళారూపాలు, ప్రధానంగా నిర్లక్ష్యానికి గురై అంతరిస్తున్న భాషలలోనివి- అటువంటి కళారూపాలను కాపాడటం, పునరుజ్జీవింపజేయటం, మరియు నిరంతర అభివృద్ధితో కూడిన వినియోగంలోకి తేవటం. ఇవేకాక మన సాంస్కృతిక వైవిధ్యతకు, భిన్నత్వానికి ప్రతీకలుగా నిలచిన ఇతర లక్షణాలను, మరియు కళా ప్రక్రియలను సంరక్షించటం.
* జీవావరణ సంబంధంగా గాని మరియు లేదా సమాజపరమైన ఇతర విధాలుగాగాని నష్టం కలిగించే కార్యకలాపాలను నిరోధించేందుకు, సామాజిక న్యాయాన్ని సాధించేందుకు మరియు శాంతి స్థాపనకొరకు, అసమానతలను తొలగించేందుకు, కులం, వర్గం, జెండర్, జాతి, విద్య, మతం, ప్రాంతం (పట్టణ-గ్రామీణ, దగ్గర-దూరం) వంటి పలువిధాలైన వివక్షలను (కుటుంబాలలోనుండి మొదలు పెట్టి పెద్ద, సామాజిక స్థాయి

వరకూ) పోగొట్టేందుకు, విభిన్నమైన జాతుల మధ్య, మతవిశ్వాసాలవారి మధ్య, సంస్కృతులను అవలంబించేవారి మధ్య సమరసభావాన్ని, కలసి జీవించే తత్వాన్ని పెంపుజేయటం, వైవిధ్యతను, భిన్నత్వాన్ని గౌరవించటం, ప్రస్తుతం దోపిడికి, వివక్షకు మరియు వెనుకబాటుతనానికి గురవుతున్నవారికి- దివ్యాంగులు మరియు సెక్సువల్ మైనారిటీలతో సహా- పలువురికి గౌరవప్రదమైన జీవితాలను అందించటంలో సహాయపడటం కోసం చేసే పోరాటాలు మరియు నిర్మాణాత్మక ఉద్యమాలు.

* ఇవాల్టిరోజున సమరస భావం, శాంతియుత సహజీవనాలకు దర్పణం పడుతున్న క్షేత్రాలను ప్రాచుర్యంలోకి తేవటం, మరుగున పడుతున్న వాటిని పునర్నిర్మించటం, మరియు నూతనమైన చర్చాంశాలను సృజించటం ద్వారా చర్చలను పెరుగుతున్న ద్వేషం నుండి, ద్వేషపూరిత ప్రసంగాలనుండీ దూరం చేయటం.
* నీతివంతమైన జీవితాలను గడపటం కోసం, నీతివంతమైన భావనలను మరియు సరళత (simplicity), నిజాయితీ (honesty), అవసరమైనంత తక్కువ ఖర్చుతో జీవించటం (frugality), మరియు సహనం (tolerance) వంటి విలువలను పెంపుజేసుకోవటం కోసం ఉద్యమించటం.

ఏ ఉద్యమాలకైతే కులవిభేదాలపరమైన, మతవిద్వేషపరమైన, లింగవివక్షాపరమైన, సామాజిక వివక్షతలను, విభేదాలను మరియు అసమానత్వాన్ని పెంపుజేసేవిధంగా, లేదా ఇతర సంస్కృతులపట్ల, ఇతర ప్రజలపట్ల వారి సంస్కృతిపట్లా ద్వేషాన్ని ప్రతిపాదించే విపరీత జాతీయవాద ధోరణులు, మరేవైనా ఇతర దృష్టికోణాల పరిమితులు లేదా దురుద్దేశాలు ఉన్నట్లైతే- అటువంటి ఉద్యమాలను ప్రత్యామ్నాయాలు అనం.

ప్రత్యామ్నాయ ఆర్థిక వ్యవస్థలు మరియు సాంకేతికతలు
ప్రస్తుతం ఉన్న డామినెంట్ భావజాలం, నియో లిబరల్- లేదా- రాజ్యం తన ఆధిపత్యాన్ని నిలుపుకోవటంకోసం- చేపట్టే ఆర్థికవిధానాలకు సంబంధించిన భావజాలం, లేదా 'ఎదుగుదల' ఒక్కటే కేంద్రంగా చేసే 'తార్కికమైన' భావజాలం- వీటికి ప్రత్యామ్నాయాలను సృజించే ప్రయత్నాలు:
* ఆర్థిక కార్యకలాపాల స్థానికీకరణ మరియు వికేంద్రీకరణ, ప్రజాస్వామికమైన నియంత్రణవిధానాల నడుమన జరపటం, చిన్న స్థాయిలో చేపట్టేందుకు వీలైన అన్ని ఉత్పాదన-మరియు సేవలనూ కేవలం అతి సూక్ష్మ/సూక్ష్మ స్థాయి పరిశ్రమల ద్వారా మాత్రమే చేపట్టేందుకు వీలుగా వాటిని ప్రియారిటైజ్ చేసి రిజర్వు చేయటం,
*విభిన్నమైన జీవనాధారాలను (ప్రాథమిక విభాగంలోనైతే సంప్రదాయక జీవనాధారాలతో సహా పలువాటిని) గౌరవించటం మరియు వాటికి అవసరమైన మద్దతునివ్వటం; కేవలం ఏవో కొన్ని ఎంపిక చేసిన జీవనాధారాలను మాత్రమే ప్రోత్సహించకుండా అన్నిటినీ ముందుకు తీసుకుపోవటం.
* ఉత్పత్తిదారుల మరియు వినియోగదారుల కలెక్టివ్ (సమూహా)లు (కోఆపరేటివ్ లు, కంపెనీలు మొదలయినవి);
* స్థానికంగా ఉన్న మారకద్రవ్యాలు (currencies) మరియు వాణిజ్యం (trade), డబ్బు ప్రమేయంలేని సమ-ద్రవ్య/ వస్తు-మారక వ్యవస్థలు, మరియు బహుమతి వ్యవస్థలు.
* పై చిన్నస్థాయి అంశాల పునాదిపైన, జీవావరణ సూత్రాల ఆధారంగా ఏర్పరచిన పెద్ద వ్యవస్థలు-
* జీవావరణం పరంగా సున్నితమైన ఉత్పాదనలు మరియు ప్రక్రియలు,
* జీవావరణ పరిరక్షణ దృష్ట్యా సుస్థిరమైన ఉత్పాదక వ్యవస్థలు, సుస్థిరమైన వస్తువినిమయం.
* జీవావరణ- మరియు- సాంస్కృతిక సమగ్రతను గౌరవించే సాంకేతికత, ఆవిష్కరణలు
* జీవావరణం నిర్దేశించే పరిమితులను (limits) గౌరవించే మాక్రో-ఎకనామిక్ మూలసూత్రాలు, మానవాళి సుఖ సంతోషాలను 'ఎదుగుదల (growth), లేదా ‘GDP’ వంటి కృతకమైన (narrow, ఇరుకు) సూచికలకు అతీతంగా సమీపించగలగటం.
* నిర్మాణరంగం (infrastructure) వంటి అన్ని రంగాలలోనూ ప్రణాళికాబద్ధమైన పెట్టుబడులు పెట్టటం కోసం జీవావరణానికి- మరియు సామాజికతలకు స్పందించగలిగే విధివిధానాలు (reflexive mechanism).

లోతైన సామాజిక మరియు రాజకీయ పునాదులనుండి వెలికివచ్చే సమస్యలకు ప్రధానంగా మార్కెట్‌కు అనుగుణమైన, లేదా కేవలం సాంకేతికమైన పరిష్కారాలను సూచించే ఔపచారికాలు- మరియు- ఉపరితల స్పర్శాలు అయిన విధానాలు ప్రత్యామ్నాయాలు అనబడవు. ఇప్పుడు ఉన్న వ్యవస్థలో బలమైన మార్పును కాక, కేవలం ఔపచారికంగా 'ఏదో చెయ్యాలి, చేసాం' అన్నట్లు ప్రయోజనహీనమైన సూచనలు చేసే "పచ్చని ఎదుగుదల (Green growth), పచ్చని పెట్టుబడిదారీ వ్యవస్థ (Green capitalism)” లాంటివాటిని, వీలయినంత మేరకు ప్రత్యామ్నాయాలుగా పరిగణించకూడదు.
జీవనాధారాలు ***(livelihoods)***

పర్యావరణం పరంగా సుస్థిరమైన, మరియు అర్థవంతమైన జీవనాధారాలకోసం, అటువంటి ఉద్యోగాల కోసం చేసే అన్వేషణలు- కమ్యునిటీలు 'కొనసాగించాలి' అనుకునే వ్యవసాయవిధానాలు, పశుపాలనారీతులు, దేశద్రిమ్మరి విధానాలు, అటవీ సంప్రదాయాలు, చేపలు పట్టటం, హస్తకళాసంప్రదాయాలు, మొదలుగా మౌలికమైన ఆర్థిక సంపదలుగా పరిగణింపబడే సాంప్రదాయకమైన, జీవావరణాన్ని పునరుజ్జీవింపజేసే వృత్తివిధానాలు అన్నీ.
* ఉత్పాదక మరియు సేవా రంగాలలో జీవావరణ పరంగా సుస్థిరమైన, గౌరవప్రదాలైన పనులు, ఉద్యోగాలు- ఎక్కడైతే ఉత్పత్తిదారులు మరియు సేవలు అందించే వృత్తికారులు స్వయంగా తమంతట తాము తమ గమ్యాన్ని నిర్దేశించుకోగలగటం, ఆ క్రమంలో వారి ఆదాయాన్ని సమత్వ సూత్రాల ఆధారంగా పంచుకోగలగటం
* ఇవన్నీ నెరవేరేందుకు కావలసిన కనీస పరిస్థితులు- నేల, నీళ్లు, అడవులు తదితర జీవావరణాలు, వివిధాలైన ఈ ఉద్యోగాలను అమలుచేసేందుకు అవసరమయ్యే పట్టణ పరిసరాలు, ఆర్థిక వనరులు, సాంకేతికతలు, పరిజ్ఞానం-లేదా-సమాచారం మరింత సులభంగా- అందుబాటులో- ఉండటం, మొదలైనవి.
అక్కడ ఉండి పనిచేయనివారు ఆ కార్యక్రమాన్ని నియంత్రించేవారుగాను, పనిచేసేవారిని దోచుకోవటం ద్వారా (ధన పరంగాగాని, లేక రాజకీయపరంగానే గాని) లాభాలను ఆర్జించేవారుగాను ఉండే చోట్ల, ఒకవేళ ఆ కార్యప్రణాళి జీవావరణ పరంగా సుస్థిరం అని ఎంత చెప్పుకున్నప్పటికీ, అటువంటి జీవనాధారాలు- అవి సంప్రదాయికమైనవైనా లేక ఆధునికమైనవైనా సరే- బహుశ: ప్రత్యామ్నాయాల పరిధిలోకి రావు.
ఆవాస స్థలాలు మరియు రవాణావ్యవస్థ
గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలు రెండింటినీగుర్తించటం (మరియు వాటిని పరస్పరం అనుసంధానించే అంశాలను అన్నిటినీ ఒక క్రమంలో ఉంచటం) అదే క్రమంలో మానవులు నివసించేందుకు అనువైన ప్రాంతాలను సుస్థిరమైనవిగాను, సమానతను నిలిపేవిగాను, మరియు నివసించటంలోను, పనిచేయటంలోను తృప్తినిచ్చేవిగాను తయారుచేయటం.
*సుస్థిరమైన ఆర్కిటెక్చర్ మరియు అందుబాటులో ఉండే గృహాల నిర్మాణం
* మౌలికమైన వసతుల పరికల్పన, త్రాగునీరు, మరియు ఎనర్జీ అవసరాలను సాధ్యమైనంత మేరకు స్థానికంగా ఉత్పత్తి చేయటం
* అటవీమృగాల సంరక్షణ, వైల్డ్ లైఫ్ కారిడార్ల నిర్మాణం వంటి చర్యలద్వారా జీవవైవిధ్యాన్ని నిలిపేందుకు కృషి చేయటం.
* వినిమయ వస్తువుల/పదార్థాల వృథాను, చెత్తను వీలైనంత కుదించటం. పదార్థాలను తిరిగి వినియోగించే మార్గాల అన్వేషణ, అప్ సైక్లింగ్, రి సైక్లింగ్, క్షమతను పెంచటం, వనరులవినియోగంలో పొదుపును అమలు చేయటం.
* క్రిమిహర రసాయనాలు, ప్లాస్టిక్కులు మొదలైన టాక్సిక్ విషపదార్థాలను ఉపయోగించకుండా ఉండటం, ఆ విషపదార్థాల వ్యాప్తికి దోహద పడే ప్రక్రియలలో (ఉదా. చెత్త తగలబెట్టటం) పాలు పంచుకోకుండా ఉండటం.
* ఉమ్మడి స్థలాలు, అందరికీ అందుబాటులో ఉండే పబ్లిక్ స్థలాలను కాపాడటం, వాటిని పునరుజ్జీవింపజేయటం.
* వికేంద్రీకృతమైన, సమభావనతో కూడుకున్న జీవనానికి అవసరమయ్యే నివాసస్థానాల బజెటింగ్ మరియు ప్రణాళికీకరణ.
* సుస్థిరమైన, సమత్వభావన గల రవాణాసేవలను (ప్రస్తుతం అమలవుతున్న వ్యక్తిగతమైన, ప్రైవేటు రవాణా వ్యవస్థల స్థానే, ప్రధానంగా ఎక్కువమందిని తీసుకెళ్ళేవి అయిన పబ్లిక్ వ్యవస్థలు, మోటారు బిగించని వ్యవస్థలను అమలులోకి తేవటం.
* మోటారు వాడకం లేని రవాణావ్యవస్థలకు ఇతర వ్యవస్థలకంటే అధిక ప్రాధాన్యతనివ్వటం, మరియు అటువంటి వ్యవస్థలను ఉపయోగించే వారి హక్కులను (బాటసారులకు/సైకిల్ నడిపేవారికి ప్రాధాన్యతనివ్వటం, వారికోసం ప్రత్యేకమైన బాటలను నిర్మించటం కాపాడటం, వారికి భద్రతను అందించటం
* ప్రైవేటు వాహనాలకోసం ప్రత్యేకించిన స్థలాలను వెనక్కి తీసుకొని వాటిని పబ్లిక్ స్థలాలుగా మార్చటం, ఉమ్మడి-పబ్లిక్ స్థలాలకు సముచితమైన ఉన్నత స్థానాన్ని మర్యాదను కల్పించటం.
* రోడ్లపై నడిచే వాహనాల వేగంపై ఒక పరిమితి విధించటం.
పర్యావరణ పరంగా సుస్థిరమైనవైనప్పటికీ, చాలా అధికఖర్చుతో కూడుకున్నవి, ధనికులకు మాత్రమే అందుబాటులో ఉన్నవి, సాధారణ ప్రజలకు పనికిరానివి అయిన నమూనాలు ప్రత్యామ్నాయాలు కానేరవు.

ప్రత్యామ్నాయ రాజకీయాలు

ప్రజాకేంద్రితమైన పరిపాలన మరియు నిర్ణయాలు తీసుకునే వ్యవస్థల దిశగా చేపట్టే చర్యలు, కార్యకారిణులు. ఈ నిర్ణయాలు ప్రజలు నేరుగా పాల్గొనే (డైరెక్టు) ప్రక్రియలో భాగమైనవి, సామాజిక మరియు పర్యావరణ న్యాయాన్ని పరిగణించేవి అయి ఉండాలి.

* పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలు రెండింటిలోనూ స్థానికమైన, ఉచ్ఛ-నీచ స్థాయిలు లేని(non hierarchical) - నిర్ణాయక వ్యవస్థలు (Direct democracy, or Swaraj). ఇవి మెజారిటీ నిర్ణయాలుగా కాక, ప్రధానంగా ఏకాభిప్రాయంపై ఆధారపడి ఉంటాయి.
* రాజకీయ, ఆర్థిక, సామాజిక, తదితరమైన శక్తిని సమాజంలోని వివిధ వర్గాల నడుమ సమానంగా తిరిగి పంచేందుకు
* అటువంటి డైరెక్టు ప్రజాస్వామ్యపు సంస్థల (institutions) మధ్య జీవ-సాంస్కృతిక స్థాయిలోను, లేదా పర్యావరణ-ప్రాంతీయ స్థాయిలోను గల సంబంధాలు
* దేశాల హద్దులతో సహా- ప్రస్తుత రాజకీయ ఎల్లలను (boundaries)- సృజనాత్మకంగా మరొకసారి నిర్వచించుకోవటం- తద్వారా వాటిని ఎడతెగని జీవావరణ- సాంస్కృతిక నిరంతరతలకు మరింత అనుగుణంగా తయారు చేసుకోవటం
* స్థానికంగాను, ఇతర స్థాయిలలో కూడాను రాజకీయ పార్టీలకు అతీతమైన పంథాలో తమవైన స్వతంత్ర నిర్ణయాలను తీసుకొనే కమ్యూనిటీలు, కలెక్టివ్ లు.
* డైరెక్టు ప్రజాస్వామ్య సంస్థల ప్రతినిధులు లేదా డెలిగేట్లతో కూడిన రాజకీయ విభాగాల పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంచే కార్యకలాపాలు. వీటిలో పార్టీలు, రాజ్యం కూడా భాగస్వాములుగా ఉంటాయి. నిజమైన ప్రజాస్వామ్య రాజ్యం దిశగా ముందుకు తీసుకువెళ్లామని ప్రయత్నించే ఉద్యమాలు(అవి ఎంతవరకు అవసరమో అంత వరకు). డైరెక్టు ప్రజాస్వామ్యం ద్వారా మనుగడలోకి వచ్చే ఈ రాజ్యం మౌలికవసతుల పరికల్పన పరంగా తన బాధ్యతని గుర్తించినదై ఉంటుంది; ఈ మౌలికవసతులు, న్యాయం అందరికీ- ప్రధానంగా వివక్షకు, దోపిడికి గురైన వర్గాల వారికి- అందుబాటులో ఉండేట్లు చూస్తుంది.

* ఈ పత్రంలో ఇతర విభాగాలు అన్నింటిలోనూ చర్చించిన ప్రత్యామ్నాయాలపై ఆధారపడిన/లేదా వాటిని ప్రోత్సహించి విస్తరింపజేసే పాలసీ ఫ్రేంవర్కులు.
* సుస్థిరత మరియు సమానత్వాల అవసరం కొద్దీ తలెత్తిన, సమాజం మొత్తానికి ఉమ్మడిగా గల ముఖ్యమైన అంశాల నేపథ్యంలో, రాజకీయాలలో వ్యక్తులకు తగిన స్థానం ఇవ్వటం.
* ఆర్గనైజేషన్లలోను, ఇన్స్టిట్యూషన్లలోను అంతర్గత ప్రజాస్వామ్యం మరియు పారదర్శకతలు ఉండేట్లు చూడటం. (కుటుంబ స్థాయితో సహా అన్ని చోట్లా) జీవితం పట్ల ఒక మర్యాద, మన్నన; మరియు నిర్ణయ ప్రక్రియలో అందరూ సమానంగా పాలుపంచుకోవటం.

ప్రత్యామ్నాయ మీడియా
* ప్రధాన స్రవంతిలో ఉన్న మీడియా పట్టించుకొనని, లేదా దాని ద్వారా కావాలని దాక్కొని ఉంచబడిన ప్రశ్నలను లేవనెత్తే ప్రత్యామ్నాయ మీడియా కార్యశీలతలు; ప్రజలకు బలాన్ని శక్తిని చేకూర్చే సమాచారాన్ని మరియు మీడియాను మనకు బాహ్యంగా ఉండే ఏదో పనిముట్టులాగా కాక, మన జీవితంలోను/మనం చేసే పనిలోను అంతర్భాగమైన ఒకానొక ప్రక్రియగా చూపి, మీడియాను వినూత్నంగా ఉపయోగించుకొనటం నేర్పటం.
* సమాచారాన్ని అందుకునే ప్రక్రియను 'ఉచితం' - లేదా సామాన్యంగా ఎవ్వరూ పట్టించుకోకుండా, దూరం అని, రాకపోకలు కష్టమని వదలివేసే చోట్ల కూడా, 'సులభం' చేసే ప్రక్రియలు.
* ప్రజలతో కలసి పాల్గొనే డిజిటల్ మీడియా కార్యక్రమం
* పరివర్తన చెందిన మెయిన్ స్ట్రీం మీడియా.
* అడ్వర్టయిజింగ్ తప్పుడు అభిప్రాయాలను కలిగించేదిగా గాని, మనసులను గాయపరచేదిగాగాని, ఇతరులను చిన్నబుచ్చేదిగాగాని, ముఖ్యంగా పిల్లలపై గురి పెట్టబడినది అయినప్పుడు, దానిని నియంత్రించటం.
పర్యావరణం/ పరిరక్షణ మరియు జీవావరణం
పర్యావరణంపట్ల నిబద్ధతను, పరిమితులను పెంపు/వ్యాప్తిజేసే కార్యాచరణలు:
* స్థానిక మరియు ఆధునిక విజ్ఞానాలు రెండింటిపైనా గౌరవం కలిగి ఉండటంపై ఆధారపడిన, మరియు పర్యావరణాన్ని మానవ జీవితంలోను, మానవ కార్యశీలతలోను విడదీయరాని భాగంగా చూసే వికేంద్రీకృత- భూసార, భూజలాల మరియు జీవవైవిధ్య పరిరక్షణ, జీవనాధారాలను జీవావరణాన్ని స్థానికంగాను, మరియు విస్తారంగాను పున:స్థాపన మరియు పునరుజ్జీవనం చేసే చర్యల్లో విడదీయరాని భాగంగా, కలిపి చూడటం,
* కాలుష్యాన్ని, వృధాను పూర్తిగా లేకుండా చేయటం, లేదా కనీస స్థాయికి నియంత్రించటం
* ప్రకృతిపట్ల సామాజిక శాస్త్రపరంగాను, చారిత్రకంగాను, మరియు భూగోళంపై దాని ప్రదేశ పరంగాను, ఇవేకాక ఇతర జీవజాతుల హక్కుల పట్ల, ప్రకృతి హక్కుల పట్ల గౌరవం, మరింత ఉన్నతమైన అవగాహన కలిగి ఉండటం.
* అటవీ మృగాల మరియు పెంపుడు జంతువుల జీవావరణం.
పర్యావరణ సమస్యలకు కంటితుడుపు పరిష్కారాలు- ఉదాహరణకు కాలుష్యాన్ని తగ్గించటానికి చెట్లు నాటటం వగైరాలు- ప్రత్యామ్నాయాల క్రింద లెక్కలోనికి రావు.

శక్తి
ప్రస్తుతపు కేంద్రీకృత, పర్యావరణాన్ని పాడుచేసే, మరియు ఏమాత్రం సుస్థిరం కాని, ఇంధనాలకు ప్రత్యామ్నాయాలను వెతికే మరియు ప్రోత్సహించే కార్యకలాపాలు, నేషనల్ గ్రిడ్ అందరికీ మరింత సమానంగా అందుబాటులో ఉండాలని డిమాండ్ చేస్తూ పోవటం.
* వికేంద్రీకృత, మరియు కమ్యూనిటీచే నిర్వహించబడే పునరుత్పాదక ఇంధన వనరులు మరియు మైక్రోగ్రిడ్‌లు.
* గ్రిడ్‌లతో సహా జీవావరణ పరంగా సుస్థిరమైన శక్తికి ( బొగ్గు, చమురు, అణు, మరియు పెద్ద స్థాయి జల) వనరులకు సమానత్వంతో కూడిన ప్రవేశం ఉండటం.
* తగిన విధంగా ఆధునీకరింపబడిన నీటి నిల్లుల వంటి సంప్రదాయక సాంకేతికలతో సహా, కరెంటుపై ఆధారపడని శక్తి సాధనాలను ప్రోత్సహించడం.
* ఉత్పాదనను మరియు పంపిణీని సమగ్రంగా స్థిరీకరించటం ( Optimizing) అటువంటి ఉత్పాదన/పంపిణీ ఖర్చులను సమంగా పంచుకోవడం, క్షమతను (Efficiency) మెరుగుపరచడం, పబ్లిక్ సంస్థలను బాధ్యతాయుతంగా చేయటం, ప్రణాళికా రచనలో తుదివినియోగపు ప్రాధాన్యతను భాగం చేయటం మరియు వస్తువుల డిమాండ్‌ను నియంత్రించటం మరియు దానిపై పరిమితి విధించటం (ఉదా: లగ్జరీ వినియోగం కొరకు). ఎందుకంటే ఎటువంటి శక్తి సాధనం ద్వారా అయిన డిమాండ్‌లో అంతులేని ఎదుగుదలను తట్టుకోవటం అస్థిరతకు కారణం అవుతుంది.
* నిర్మాణాలలో సిమెంటు మాదిరి, పర్యావరణ పరమైన చెత్తను తయారుచేసే వస్తువులకు భిన్నంగా శక్తిని పొదుపు చేసే మరియు ఎక్కువ క్షమత కలిగిన పదార్థాలను ప్రోత్సహించడం.
మెజారిటీ ప్రజలకు ఎటువంటి సంబంధమూ లేకుండా అతి ఖరీదైన మరియు, కేవలం ధనికులకు అందే సాంకేతికతలు మరియు ప్రక్రియలు ప్రత్యామ్నాయాలు అనబడవు.

విద్య మరియు నేర్చుకోవటం *:*

ప్రకృతితోటి మరియు పర్యావరణంతోటి నూతనంగా గాని నిరంతరంగా గాని జత కూడటానికి వీలు కల్పించే విద్య మరియు నేర్చుకోవటాల కోసం పరిసరాలను మరియు అవకాశాలను కల్పించే కార్య ప్రణాళికలు. ఇవి కమ్యూనిటీలతోను, వారి వారి అంతరాత్మతోను మరియు మానవజాతి మొత్తానికీ:
* సామూహికమైన మరియు వ్యక్తిగతమైన సామర్థ్యాలను మరియు సంబంధాలను మరింత విస్తృతంగా సాకేందుకు
* ప్రధాన స్రవంతిలోని సంస్థలు ఇస్తూ ఉన్న మరియు వ్యక్తిగతంగా నేర్పుతున్న "విద్య" ఏదైతే మనలను వేరుచేస్తున్నదో (Alienating) విడగొడుతున్నదో (Fragmenting), ఒంటరిని చేస్తున్నదో (Individualizing) , దానిని "మరచిపోవటం" (Un learning) మరియు సరైన సామాజిక కూర్పును (Inclusion) ప్రోత్సహించడం.
* పద్ధతైన మరియు అనధికారికమైన కమ్యూనిటి అధారిత విద్యకు సంప్రదాయక - మరియు ఆధునిక, స్థానిక - మరియు భౌగోళిక మరియు మేధస్సు - హృదయం - చేతులు, థియరి మరియు ప్రాక్టికల్‌ల మధ్య సత్సంబంధాలను మరియు ఇచ్చిపుచ్చుకోవటాన్ని పోత్సహించడం.
* అటువంటి విద్యను, నేర్చుకోవటాన్ని ప్రోత్సహించే ప్రభుత్వ సంస్థలతో సహా అన్ని పబ్లిక్ రంగ సంస్థలు బాధ్యతాయుతంగా ప్రవర్తించేటట్టు చూడటం, మరియు ప్రైవేటు సంస్థలకంటే వీటిని ఉన్నతంగా పరిగణించటం.
* విమర్శనాత్మకమైన ఆలోచనను మరియు పరిపూర్ణమైన విద్యను నేర్పటాన్ని ప్రోత్సహించటం.
* కలలు, హస్త కలలు నాటకాలు నాట్యం మరియు ఇతర కళా రూపాలను నేర్పటంలో వివిధ రకాల కమ్యూనికేషన్ మరియు బోధన రీతులను ఉపయోగించటం.

పరిజ్ఞానం ***( Knowledge):***
మరింత సమానత్వంతోటి, జీవవారణ సుస్థిరతతోటి కూడిన ప్రపంచాన్ని బలోపేతం చేసేందుకుగాను మరియు సాకారం చేసేందుకుగాను పరిజ్ఞానాన్ని సాధనంగా ఉపయోగించే కార్య ప్రణాళికలు:
* ఐడియాల మధ్య పరస్పర సంపర్కం ద్వారా ఫలదీకరణ (Cross Fertilisation) ప్రోత్సహించటం, మరియు సమాచార వినిమయాన్ని ప్రోత్సహించటం మరియు ఆధునిక మరియు సంప్రదాయక, సైంటిఫిక్ మరియు నాన్ సైంటిపిక్, పద్ధతైన మరియు అనధికారికమైన, పట్టణ మరియు గ్రామీణ రంగాల పరిజ్ఞానాల మధ్య అంతరాలను అధిగమించటం.
* పరిజ్ఞానాన్ని ప్రైవేటుగా ఎవరో సొంతం చేసుకున్నది గాను, నియంత్రించే వస్తువుగాను (Commodity) కంటే ఉమ్మడి సొత్తుగా చూడటం, నిర్మించటం (లేదా పునర్నిర్మించటం). పరిజ్ఞానాన్ని అందించటంలో పనిలో మౌఖికంగా నేర్పే సంప్రదాయ విధానాలు, కథలు చెప్పటం వంటి సంప్రదాయ రూపాలతో సహా పలు రూపాలు,

పద్ధతులు మరియు విలువలు ఉండవచ్చును- అది దోపిడి రహితంగా ఉండాలి మరియు స్వతంత్రమైన, పారదర్శకమైన మెదడుకు పనిపెట్టి, ఆలోచనను రేకెత్తించేటట్టుగా మరియు నిరంతరం నేర్చుకోవటాన్ని ప్రోత్సహించేదిగా ఉండాలి ( కేవలం డిగ్రీ ఆధారితంగా కాదు)

ఆరోగ్యం మరియు పరిశుభ్రత :

అందరికి చక్కని ఆరోగ్యం మరియు ఆరోగ్య పరిరక్షణ లభించేటట్టు చేసే కార్యకారిణులు.
* పోషక విలువలుగల ఆహారం, త్రాగునీరు, పరిశుభ్రత, ఒక పరిశుభ్రమైన పర్యావరణం భద్రతనిచ్చే రవాణా, ఆరోగ్యానికి హాని కలిగించే అలవాట్లు మరియు వ్యసనాల వంటివి దూరంగా ఉంచడం మొదలైన సామాజిక- ఆరోగ్య సూచికలను మెరుగుపరచడం ద్వారా అనారోగ్యాన్ని నిలిపివేయటం అత్యంత ప్రధానమైనది.
* చాలా కాలంగా అటువంటి వసతులు అందుబాటులో లేని వారిని దృష్టిలో పెట్టుకొని అటువంటి వారికి అందరికి రోగ నివారణ మరియు లక్షణ ఆధారిత ఆరోగ్య సేవలకు ప్రవేశం కల్పించటం. దీనిలో రాజ్యానికి తన పౌరుల ఆరోగ్యం పట్ల తనకు ఉన్న బాధ్యతలు నెరవేర్చవలసిన అవసరాన్ని, బాధ్యతను కూడా కలపాలి. (ఉదాహరణకు పబ్లిక్ అవుట్‌లేలను పెంచటం).
* వైద్యపరమైన ప్రయత్నాలకు గల పరిమితులను అంగీకరించటం, అతి ఉత్సాహంతో ప్రయత్నించాలనే ఆలోచన చట్రాన్ని ప్రక్కనపెట్టడం.
* సంప్రదాయక మరియు ఆధునిక వంటి అనేక ఆరోగ్య విధానాలను సమైఖ్య పరచటం, బహుళతను ప్రోత్సహించడం దేశీయ/నాటుమందులతో సహా ప్రకృతి వైద్యం, ఆయుర్వేద యునాని మరియు అటువంటి ఇతర పరిపూర్ణ లేదా సమగ్ర విధానాలలాంటి అనేక వ్యవస్థలను భారతదేశం నుండి మరియు బయటి నుండి కూడా బహుళ ప్రచారంలోకి తేవటం.
* పరిసరాలు స్వచ్చంగా ఉండేటట్లు చూసుకునే బాధ్యత వ్యక్తిగతంగా అయ్యి ఆరోగ్య రక్షణ మరియు పరిశుభ్రతల నియంత్రణ మరియు నిర్వహణ కమ్యూనిటి ఆధారితాలుగా ఉండటం. మరియు మానవ మరియు ఇతర వ్యర్థాల నిర్వహణలో కుల ఆధారిత వ్యవస్థలను నిర్మూలించటం.

ఆహారం :

ఆరోగ్య భద్రత మరియు సార్వభౌమతల దిశగా చేపట్టే కార్యచరణలు:
* పోషక విలువలు గల మరియు భద్రత గల ఆహారాన్ని ఉత్పత్తి చేయటం మరియు అందచేయటం.
* భారతీయ వంటకాల వైవిధ్యాన్ని నిలబెట్టటం మరియు జంక్ ఫాస్ట్ ఫుడ్‌కి బదులు స్లో ఫుడ్‌ను ప్రోత్సహించటం.
* ఆహార ఉత్పాదన మరియు పంపిణీ ప్రక్రియలలో కమ్యూనిటి యొక్క నియంత్రణ ఉండేటట్టు చూడటం. ఎక్కడైతే ఆ విధంగా పండని ఆహార పదార్థాలు ఉంటాయో వాటిని ఉమ్మడి స్థలాల నుండి సేకరించటం.
* వ్యవసాయం ద్వారా కాక అడవిలో సహజంగా దొరికే ఆహారాన్ని ప్రోత్సహించడం.
* భూమి హక్కులు
* సేంద్రీయ వ్యవసాయం
* వ్యవసాయ - జీవ - వైవిధ్యత – బియ్యం, మిల్లెట్లు మొదలైన వానిలో అనేకమైన వెరైటీలు.
* ఉత్పత్తిదారు మరియు వినియోగదారుల మధ్య సంబంధాలు
కేవలం ధనికుల ఆహారపు ప్రయోగాలు - ఒకవేళ అది ఆరోగ్యవంతమైనవి లేదా సేంద్రీయ ఆహారానికి సంబంధించినవి అయినప్పటికీ వాటిని ప్రత్యామ్నాయాలుగాగుర్తించకపోవచ్చు.

నీరు :

నీటి భద్రత మరియు సార్వభౌమతల దిశగా జరుగుతున్న కృషి:
* నీటి వినియోగం మరియు పంపిణీలను జీవావరణ పరంగా సుస్థిరంగాను క్షమత (Efficiency) తోను మరియు సమంగాను ఉండేలా చూడటం.
* వికేంద్రీకృత పరిరక్షణ
* నీళ్లను ఉమ్మడి సొత్తుగా ఉంచటం.
* నీటి యొక్క మరియు ఆయకట్టు భూముల నిర్వహణను ప్రజాస్వామికం చేయటం.
నీటి గురించిన ఖరీదైన సాంకేతిక పరిష్కారాలకు, వేటికైతే మెజారిటీ ప్రజలకు సంబంధం ఉండదో అటువంటివి ప్రత్యామ్నాయాలుగా లెక్కించబడకూడదు.

భౌగోళిక సంబంధాలు :

రాజ్యం, పౌర సమాజం, పౌరులు లేదా పలువైపుల నుండి ఏవైతే ప్రస్తుతం ఉన్న - ఒకరినొకరు తినటం, దాష్టికం మరియు విపరీతమైన పోటీతో కూడిన మరియు ప్రాదేశిక రాజకీయ వైషమ్యాలతో అతలాకుతలం అవుతున్న అంతర్జాతీయ సంబంధాలకు ప్రత్యమ్నాయంగా విస్పష్టంగాను, నిర్దిష్టంగాను చేపట్టే కార్యకలాపాలు.
* దౌత్యవ్యవహారాలలో కేవలం స్వార్థ భూయిష్టమైన జాతీయ ప్రాధాన్యతను మాత్రమే కాకుండా సామూహిక భద్రత ప్రధానం అవ్వటం.
* చారిత్రక వివాదాల పరిష్కారం మరియు పౌరులు మరియు దౌత్యవేత్తలలో దేశ వ్యాప్తంగా జరిగే విభిన్న చర్చల ద్వారా నమ్మకం మరియు గౌరవపు సంబంధాలను అభివృద్ధి చేసుకోవటం
* సైన్యాన్ని పెంచుకుంటూ పోవటం పైనా, నిఘా మరియు పోలీసు ఖర్చువంటి వానిపై భూగోళిక స్థాయిలో నిషేధం విధించడం. మరియు వానిపై పెట్టే ఖర్చులను క్రమంగా తగ్గించుకుంటూ పోవటం, చివరకు అన్ని దేశాలు అన్ని రకాల ఆయుధాలను పూర్తిగా తుడిచివేయటం.
* ఆయుధాలు, టాక్సిక్ రసాయనాలు, టాక్సిక్ వేస్టు మొదలైన ప్రమాదకరమైన వాటిపై భౌగోళిక స్థాయిలో నిషేధాలు.
* అందరు జీవించాలంటే భిన్న దృవాలు గల ప్రపంచం తప్పనిసరి అని గుర్తించటం అవసరం.
* అమెరికా భావించినట్లు జాతీయ అనితరాలు ( National Exceptionalism) కాని లేదా చైనీయులు తమ గురించి తాము మధ్య దేశం (Middle Kingdom) అని గర్వపడేలాంటి స్వీయ కేంద్రిత భావనలను తుడిచివేయటం.
* జాతీయత – రాజ్యం (Nation – State) వంటి భావనలను పున:హ ప్రశ్నించుకోవటం మరియు ఐక్యరాజ్య సమితి వంటి సంస్థలను పునర్వ్యవస్థీకరించడం ద్వారా స్థానిక ప్రజల వంటి కమ్యూనిటీలకు, ప్రత్యేక రాజ్యాలు కాని వాటికి మౌళికమైన గలాన్ని అందించటం వంటి చర్యల ద్వారా ప్రపంచంలోని అందరు ప్రజల మధ్య ఉండవలసిన మానవ సంబంధాలను నొక్కి చొప్పటం.
* ఒక్క మానవ జాతి అన్న సూత్రం ఆధారంగా ఒకే అంతర్జాతీయ పౌరసత్వాన్ని ప్రోత్సహించటం మరియు సంరక్షించటం.

చట్టం / ఆచారం :

సంపూర్ణంగా ప్రజాస్వామికంగాను మరియు సమత్వంతోను కూడుకున్న ప్రక్రియల ద్వారా సామాజిక విలువలు అనధికారిక ఆచారాలు గాను మరియు / లేదా అధితకారిక నియమాలు మరియు న్యాయ సూత్రాలు అవుతాయి.

* సమత్వం వైవిధ్యత మరియు ఆత్మ గౌరవం వంటి పైన చెప్పిన విలువలను మరియు సూత్రాలను గుర్తిస్తూ ఏవైతే ఇతరులకు నష్టాన్ని కలుగచేస్తాయో ఆ చర్యలు లేదా అటువంటి ప్రవర్తన మంచిది కాదు. వంటి మూల భావనలు.
* ఇతరులకు నష్టాన్ని కలుగజేసే ప్రవర్తనా మరియు చర్యలతో లేదా పైన చెప్పిన విలువలు మరియు సూత్రాలను ధిక్కరించే ప్రవర్తనలు/ చర్యలతో ఏ విధంగా వ్యవహరించాలి? కేవలం శిక్షపై దృష్టి పెట్టడం కాకుండా పునరావసం పైన, గోడు వినడం పైన అన్యాయాన్ని తొలగించడం పైన ప్రవర్తనను మార్చడం వంటి ఇతర కరుణాభరితమైన చర్యలపై గట్టిగా పరిశీలించటం.
* జీవితాన్ని శాసించేవి పైనుండి వచ్చే నియమాలు మరియు చట్టాలు కాక వాళ్ల జీవితాన్ని మనమే సృదించుకున్న విలువలు ఆధారమౌతాయని చెప్పే ప్రయత్నాలు.
ఇక్కడ ఇంక ఎలాంటి రంగాలు మరియు అంశాలు రావాలి ఆటలు ప్రశ్న

***5.*** ***అటువంటి ప్రత్యామ్నాయ భవిష్యత్తులకు చేరాలంటే మనం ఎలాంటి వ్యూహాలను / మార్గాలను అనుసరించాలి.***

ఒక సుస్థిరమైన మరియు సమానత్వంతో కూడి భవిష్యత్తు దిశగా పోవాలంటే అనుసరించేందుకు అనేక మైన వ్యూహాలు మరియు కార్యాలు అవసరమౌతాయి.
వానిలో కొన్ని :
నిరోధం, శాసనోల్లంఘున, సామూహిక మరియు వ్యక్తి ఆధారిత సహాయ నిరాకరణ: వీనిని అస్తిరతకు, అసమానతకు మరియు అన్యాయానికి కారణమైన శక్తుల పట్ల ఉపయోగించాలి.
మైండ్ సెట్‌లను, ప్రవర్తనా సరళిని, విద్యను మరియు సంస్థలను బానిస బుద్ధుల నుండి విముక్తం చేయటం.
ఎచ్చుతగ్గులను మరియు ద్వంద్వాలను తొలగించటం. ఉదా: సైంస్ మరియు ఇతర రకాల పరిజ్ఞానానికి, ఆధునిక మరియు సంప్రదాయాలకి, మేధో శ్రమ మరియు శారీరక శ్రమలకు.

గతంలో ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వబడిన ఉమ్మడి భూములను తిరిగి మళ్లీ ఉమ్మడి ఆస్తులుగా చేసే కార్యకలాపాలు.
దళితులు, ఆదివాసీలు, స్త్రీలు, భూమి లేని వారు, అశక్తులు, మైనారిటీలు సంచారా జాతులు డీ నోటిఫై అయిన ఆదిమ జాతులు కార్మికులు మొదలైన శక్తి హీనులు / హక్కులు కోల్పోయిన వారి గొంతులను ప్రభుత్వం వంటి విషయ నిర్ణాయక బృందాలలో వినిపించటం.
వివిధ రంగాలలో పరిష్కారాలు చూపించిన పబ్లిక్ ఇన్నోవేషన్ మరియు పబ్లిక్ ఎక్స్పరిమెంటేషన్ ను ప్రోత్సహించటం, ప్రాంతీయ మరియు విషయ ఆధారిత స్థాయిలలో ప్రత్యామ్నాయ పరికల్పనల నెట్వర్కింగ్.
జెండర్, లింగపరమైన లేదా ఇతర స్టీరియోటైపు విశ్వాసాలను మరియు వివక్షాపూరిత ఆలోచనలను ఎండగట్టటం.
పైన పేర్కొన్న సూత్రాల మరియు విలువల ఆధారంగా ప్రత్యామ్నాయ సామాజికజీవనాన్ని, మరియు జ్ఞానసముపార్జనా విధానాలను బడులలోను, కాలేజీలలోను మరియు ఇతర పీఠాలలోను పరిచయం చేయటం.
వివాదాల పరిష్కారానికై అహింసాయుతంగా చేసే కమ్యూనికేషన్ ప్రయత్నాలను సుగమం చేయటం; వ్యక్తిగతమైన మరియు కమ్యూనిటీల దు:ఖాన్ని నివారించే విధానాలు.
సంస్కృతి, భావజాలాలు, జీవన శైలులు మరియు విశ్వాసాలలో ఉంటున్న భేదాలలోని వైవిధ్యాన్ని అర్థం చేసుకొనే వాతావరణాన్ని వృద్ధిచేయటం.
సంప్రదాయాలను పండుగలను మరియు ప్రకృతి యొక్క పునరుత్పత్తి మరియు ఉత్పాదక క్షమత మరియు అధ్యాత్మిక / మత పరమైన వివిధతను పోషించే ఇతర పరికల్పనలను అన్నింటిని ప్రోత్సహించటం.
సుస్థిరత మరియు సమత వంటి భావనల విషయమై ఆచరణాత్మకమైన బాధ్యతతో ప్రవర్తించటం(Walking the talk), అది సాధ్యం కానప్పుడు నిజాయతీగా ఒప్పుకోవటం, మన అంతరాత్మ ఘోషను వినటం మరియు ప్రవర్తనలను చర్యలను నిర్దేశించటంలో ముందుచూపు.
పరిజ్ఞానం, అనుభవాలు, వనరులు, నేర్పులు మొదలైన వానిని అందరితోటి ప్రధానంగా డబ్బుల ప్రమేయం లేకుండా పంచుకోవటం-
భావజాలాల పరంగాను మరియు వ్యూహాల పరంగాను కూడా ఒకరితో ఒకరు అంగీకరించలేని వారి మధ్య కూడా నిరంతరం మరియు బహుళ స్థాయిలలో చర్చ కొనసాగటం.
కష్టాన్ని తొలగించే మరియు మార్పును తెచ్చే పాలసీ ఫోరంలు మరియు కోర్టులతో సహా అందుబాటులో ఉన్న ప్రజాస్వామిక సాధనాలను ఉపయోగించటం.
వినియోగదారుడు ఎదుర్కొనే విభిన్న వినియోగ చాయిస్‌ల వల్ల కలిగే పరిణామాలు గురించిన అవగాహన ఆ వినియోగదారునికి ఉండటం, మరియు మారేందుకు తగిన ఆప్షనులు ఉండటం. అంతిమంగా ఇవి భద్రతతో కూడిన మరియు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించే బాధ్యతను ఉత్పత్తి దారులు స్వీకరించే వ్యవస్థగా పరిణతి చెందుతుంది.
అన్ని రాజకీయ సమూహాలతోటి చర్చలు జరపటం. వీనిలో పార్టీ మరియు నాన్ పార్టీ ప్రక్రియలు రెండూ ఉంటాయి.
ప్రస్తుత ఉత్పాతాలకు ఉన్న మౌలిక కారణాలను, చారిత్రక మూలాలను ప్రజలు అర్థం చేసుకునే వ్యవస్థలను ప్రోత్సహించటం. మరియు వీని పరిష్కారాల కోసం అందరు కృషి చేయటం.
సాంప్రదాయకమైన మరియు జానపదమైన సంస్కృతులు రెండింటి నుండి నేర్చుకోవటం, వాటి మధ్య ఉన్న విభేదాలను తొలగించి వేయటం; పేరున్న భావజాలవాదులు మరియు ఆలోచనవాదులు (గాంధీ, మార్క్స్, ఫూలే, అంబేద్కర్, అరబిందో, ఠాగూర్ తదితరులు), ఫెమినిస్టులు, పర్యావరణవాదులు, మరియు ఆదివాసీ / మూలవాసి / ట్రైబల్ / దళిత దృక్పథాలు.
రోజువారి జీవితాలతో కలను పరిపూర్ణం చేసుకోవటం, ప్రతి వ్యక్తిలోనూ, సమూహంలోనూ ఉన్న సృజనను వికసింపచేయటం మరియు పనిని కలసి తేవటం మరియు సంతోషంగా కలసి చేయటం.
ప్రస్తుతం అందుబాటులో ఉన్న స్థానాలను ఉపయోగించుకోవటం ఉదాహరణకు ప్రాజెక్టులకు కలసి అంగీకారం తెలపటం ( ఉన్న వ్యవస్థలోనే డైరెక్టు ప్రజాస్వామ్యం)

***6.*** ఇదంతా కలసి ఒక పరిపూర్ణమైన ప్రత్యామ్నాయ ప్రాపంచిక దృక్పదాన్ని తయారు చేస్తాయా***?***

ఇంకా అన్వేషించేందుకు ప్రశ్నలు:
ప్రస్తుతం ఉన్న డామినెంట్ వ్యవస్థలకు గట్టి ఛాలెంజ్ విసిరే సమగ్రమైన ప్రాపంచిక దృక్పదాలు మరియు ఫ్రేం వర్కులు పై చర్చ నుండి ఏమైనా వెలువడగలవా? వీనికి గాను మనం ఈ క్రింది ప్రశ్నలను ( ఇంకా అనేకాన్ని) కూడా చూడాలి.
1. రాజ్యము లేదా కార్పోరేషనుల స్థానే కమ్యూనిటీ / కలెక్టివ్ లను శక్తి కేంద్రాలుగా మనం ఎంత గట్టిగా చూపగలం?

2. గడచిన కొన్ని వేల సంవత్సరాలుగా భారతదేశంలో వెలికి వచ్చిన ప్రాచీనమైన ఆచారాలు మరియు భావనలలో ఎంత శాతం ఈ నాటికి కూడా వర్తిస్తాయి? మత వాదులు లేదా క్యాపిటలిస్టు / కార్పొరేట్ శక్తుల పాలబడేందుకు ఇవి ఎంత అనువుగా ఉంటాయి. మరియు వాటిని అటువంటి చెడు ఉపయోగానికి గురికాకుండా ఎలా కాపాడుకోవచ్చు?

3. ఎక్కువ డామినెంటుగా వెలువడే అభిప్రాయాల అడుగున అనగిపోయిన ఇతర దృక్పదాల నుండి మనం ఎలా నేర్చుకోవాలి? అలాగే ఇతర స్పెషల్ దృష్టి కోనాలతో, స్త్రీ వాదం?
4. ఈ పై చర్చను మొత్తాన్ని నేటి భారతదేశానికి, దాని యువతకు దగ్గరగా ఎలా తీసుకువెళ్లగలం. వీటిలాగే ప్రత్యామ్నాయాలను కూడా వారి వద్దకు ఎలా చేర్చాలి. పాజిటివ్ సందేశాలను గ్రహించాలి అనే ప్రజల అవసరాన్ని మనం ఎలా ఉపయోగించుకోవాలి?

5. సమాచారాన్ని తోటి వారితోటి హక్కులు కలవారితోటి, మరియు సాధారణ ప్రజలతో కూడా పంచుకోవటం చాలా అవసరం అని అంగీకరించే (Data governance system) ఎలా రూపొందించాలి? ముఖ్యంగా డేటా యొక్క సార్వభౌమత ప్రజలచేతిలోనే ఉండేటట్లు, అది రాజ్యపు లేదా కార్పోరేషనుల నియంత్రణలోకి జారిపోకుండా ఏమి చేయాలి?
6. ఈ సమస్యలను మరింత విస్తృతమైన (పరాయి) ప్రజల వద్దకు ఎలా చేర్చాలి? ఎటువంటి భాష మరియు ప్రసార మాధ్యమాలు ( ప్రసంగాలు, రాత, ప్రింటు, దృశ్య, శబ్ద) మన సందేశాన్ని కుదించకుండా మరింత ప్రభావవంతంగా పని చేస్తాయి. వానిలో తార్కికతను ఎమోషన్‌ను ఎలా అనుసంధానించాలి?
7. పట్టణ ప్రాంత మధ్య తరగతి ప్రజలతో సహా ఇప్పటికే నేటి డామినెంట్ వ్యవస్థలలో చిక్కుకుపోయిన వారికి వీనిలో ఎటువంటి భావనలు కొద్ది కొద్దిగానైన ఉపయోగిస్తాయి? దీనినే మరోలా అడిగితే ఇప్పటికే తగినంత సుస్థిరమైన జీవితాలను గడుపుతున్న వారు తమ జీవితాలను అదే విధంగా కొనసాగించేందుకు మరియు వాటిని పెంపుచేసుకునేందుకు ఏమి చేయాలి?

8. పైన చెప్పినట్లు రెప్లికేషన్ మరియు అప్‌స్కేలింగ్ ల ఉచ్చులో పడకుండా అవుట్ స్కేలింగ్ ద్వారా స్కేలును ఎలా సాధించాలి? మౌళిక విలువలు మరియు సూత్రాలు పెను మార్పు కోసం అవసరమైన కనీస సంఖ్యలను చేరుకునేందుకు ప్రయత్నిస్తున్న నెట్ వర్కులలో ఉండేటట్లు ఎలా చూడాలి?
9. మార్పును తీసుకువచ్చే ప్రధాన రాజకీయ ఏజెంట్ ఎవరు? ప్రస్తుతం ఉన్న డామినెంట్ వ్యవస్థలతో నిరోధిస్తున్న ప్రజాఉద్యమాలు ప్రత్యామ్నాయ భవిష్యత్తుల గురించి ఆలోచించేలా ఎటువంటి చర్యలు (Engagement) చేపట్టాలి? భారతదేశం అంతటా వేరు వేరుగా ముక్కలు ముక్కలుగా ఎవరికి వారుగా చేస్తున్న పోరాటాలను ఎటువంటి ప్రక్రియలు ఒక దగ్గరికి, కొన్ని ఉమ్మడి భావనలు మరియు దృక్పదాలుగా చేర్చగలవు? రాజకీయ మార్పుకు ఇది ఒక అవసరమైన శక్తిగా ఎలా అవ్వగలదు. ఈ విలువలను మరియు ఈ సూత్రాలను మనం, వ్యక్తులుగాను, సంస్థలగాను ఎంత వరకు ఆచరిస్తున్నాము? మన సంస్థలు మరియు మన పని పైన చెప్పినట్టు సంఘీభావం సింప్లిసిటీ మరియు ఇతర విలువలపై ఆధారపడి ఉన్నాయా?
10. పెద్ద ప్రాజెక్టు గ్రాంటులు మరియు ఆర్థిక లావాదేవీలకు ఆవలగా మన సొంత పనిని కొనసాగించేందుకు ప్రత్యామ్నాయ రిసోర్సింగ్ ఆప్షనులు ఏమైనా ఉన్నాయా?

11. ప్రత్యామ్నాయాలను కమ్యూనికేట్ చేయడానికి సంబంధించిన భాష ఒక ప్రక్క మౌళికంగా లోతైన భావనలను కలిగి ఉంటూనే మరొక ప్రక్క సింపులుగాను అందరికీ అర్థం అయ్యేది గాను ఎలా ఉండాలి?12. ఒక విభాగానికి మరొక విభాగానికి మధ్య పరస్పరం వైరుధ్యాలు వచ్చే అవకాశం ఉన్న లేదా ఇప్పటికే ఏర్పడిన అవి కలసి ఎలా పని చేయగలుగుతాయి. ఉదాహరణకు దివ్యాంగులకు ప్రవేశం కల్పించడానికి లేదా జీవనాధారాల ఆప్షన్ ఇవ్వడానికి లేదా నిర్వాసితులకు సెటిల్‌మెంట్ పత్రాలు ఇవ్వాళన్నా ఎంతో కొంత జీవావరణ నష్టం జరకగుండా?
13. పరిజ్ఞానం, అనుభవాలు, వనరులు, మరియు నేర్పులను ముఖ్యంగా డబ్బుతో ప్రమేయం లేకుండా కామన్‌గా పంచుకునేది ఎలాగా?
14. భావజాలాల పరంగాను మరియు వ్యూహాలపరంగాను విభేదించేవారు నిరంతరంగా పలు స్థాయిలలో పరస్పర చర్చను కొనసాగించేది ఎలాగా?